

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా


సంపుటి : 5 సంచిక : 196 శనివారం 27- 04 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 9 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్











# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి : 5 సంచిక : 196 శనివారం 27- 04 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## రైతులకు జీవనాధారం లక్నవరం చెరువు



- ▶▶ రామప్ప రిజర్వాయర్ ద్వారా లక్నవరం చెరువుకు గోదావరి జలాలు
- ▶▶ లక్నవరం ను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం
- ▶▶ లక్నవరం చెరువు నిటిమట్టన్ని పరిశీలించిన మంత్రి సీతక్క

లక్నవరం : గోవిందా రావుపేట మండలంలోని లక్నవరం చెరువును రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు జీవనాధారం అయిన లక్నవరం చెరువు కు త్వరలోనే గోదావరి జలాలు అందించి రెండు పంటలకు నీళ్లు అందిస్తామని ఈ వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటం తో అనేక చెరువులు కుంటలు పూర్తి స్థాయిలో ఎండిపోవడం తో రైతులు నా దృష్టికి తీసుకువచ్చారు అని త్వరలోనే రామప్ప రిజర్వాయర్ నుంచి కాశిందేవి పేట మిదిగా కేనాయిల్ ద్వారా లక్నవరం చెరువుకు నీటిని మళ్లించి గోవిందా రావుపేట మండలాన్ని శాస్యశమలం చేస్తామని రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది గత ప్రభుత్వం నిర్లక్షం మూలాన కెనాయిల్ పనులు జరగక ఇప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నా పరిస్థితి ఉందని త్వరలోనే కెనాయిల్ పనులు పూర్తి చేపించి రైతులకు సాగు నీరు అందించే విధంగా చొరువ చూపిస్తానని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రాజ్యాంగ మార్పు రాక్షసుల కుట్ర

- ▶▶ ప్రతి ఒక్కడు రాజ్యాంగాన్ని మారుస్తామంటున్నారు.
- ▶▶ దమ్ముంటే ఎన్నికల మేనిఫెస్టోలో రాజ్యాంగ మార్పు అంశం పెట్టిచూడండి.
- ▶▶ దేశాభివృద్ధిని పక్కనెట్టి రాజ్యాంగం మారుస్తాననడం రాక్షసులపనేకదా.
- ▶▶ రైతుల అణచివేతపై రైతునల్ల చట్టాలనుండి రైతులను రక్షించింది రాజ్యాంగమే.
- ▶▶ రాజ్యాంగం మార్పువల్ల ఉపయోగమేందో దేశప్రజలకు చెప్పలేని సన్నాసులు.
- ▶▶ మీరు రాజ్యాంగాన్ని మార్చే పనిలో ఉండండి ఆలోపు దేశప్రజలు మిమ్మల్ని మార్చేస్తారు.
- ▶▶ అహంకారం నెత్తినెక్కితే ప్రజలు వంగోబెట్టి తన్నుతారు జాగ్రత్త.
- ▶▶ కార్మికులకు, వికలాంగులకు,రైతులకు షెడ్యూల్ కులతెగలకు, రక్షణవలయం రాజ్యాంగం.
- ▶▶ పేదలను నిండముంచిన వెధవలు రాజ్యాంగమార్పుపై బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు.
- ▶▶ ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపుంది.
- ▶▶ భారత రాజ్యాంగం దేశప్రజల ఊపిరి బరిగెల శివ.




**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

మదరాజ్యం దేవుడెరుగు నెమోగాని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రాజ్యం మాత్రం దశాబ్దాల కాలంగా కొనసాగుతూనే వుంది శివ అన్నారు. రాజ్యాంగం అగ్ని గుండం లాంటిదని దానిని ముట్టుకుంటే కాలిపోతామంటూ జై భీమ్ సంస్థల అధినేత వరి గల శివ దేశస్థాయి పార్టీలకు గుర్తుచేశారు. రాజ్యాంగ మార్పుపై బరిగెల శివ ఘాటుగా స్పందిస్తూ ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. భారతదేశ ప్రభుత్వ పరిపాలనలో పెనుమార్పులు సంభవిస్తున్నాయన్నారు. పుటకో రాజకీయ నాయకుడు పుట్టుకొస్తూ అదును దొరికినప్పుడల్లా అక్కరకురాని వెధవలాంతా భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ బహిరంగ ప్రకటనలు చేయడం ఆనవాయితీగా మారిపో తుందన్నారు దేశ పరిపాలనలో ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమ అభివృద్ధిని విడమర్చి బడుగు, బలహీన ,కార్మిక ,వికలాంగుల, షెడ్యూల్ కుల జాతుల, దేశరై తాంగ రక్షణ కవచంగా నిత్యం నిలిచిపోయిన రాజ్యాం గాన్ని మారుస్తామనడం దేనికోసమో ముందుగా దేశప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞాన రచన సంపుటిగా రాజ్యాంగాన్ని అభివర్ణిస్తూ కొనియాడుతుంటే భారతదేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తుండడం ఎం తటి మోసకరం. ఆర్ఎస్ ఎస్ జాతీయ నేత మోహన్ భగవత్ రాజ్యాంగాన్ని కాల క్రమేనా మార్చివేయాల్సిందే నని బహిరంగంగా మాట్లా డుతూ అదునుకోసం ఎదురు చూస్తున్నాం అనడం దేశ ప్రజలను భయాందోళనలకు గురిచేసే విదానానికి దారి తీసింది. భారత రాజ్యాంగం ప్రభావం భారత ప్రభుత్వ అవలంబిస్తున్న పరిపాలన మీద ప్రభావితం చూపించే విధంగా చట్టాలను రూపొందించి పొందుపరచడంతో వికృత పరిపాలనకు తెరలేపుతున్న జాతీయస్థాయి నాయ కులంతా భయానికిగురై దేశాన్ని నయవంచనకు గురి చేసిన విధానాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం రాజ్యాం గాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని శివ తీవ్రంగా హెచ్చరిం చారు. రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న రాజకీయ పార్టీలను వెయ్యి అడుగుల లోతు పాటారెయ్యడానికి భారతదేశ ప్రజలు కంకణ బద్ధులైయున్నారని హెచ్చరిం చారు. భారత రాజ్యాంగాన్ని దేశప్రజలు ఊపిరిగా భావిస్తున్న తరుణంలో రాజ్యాంగం పట్ల కుట్రపూరితమై న వ్యవహార శైలిని బిజెపి ప్రభుత్వం ప్రదర్శించడం రానున్న కాలంలో దేశ ప్రజల అక్రోశానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాజకీయాలువేరు, రాజకీయ పార్టీలువేరు, రాజకీయ పాలనలువేరు, రాజకీయాల విధివిధానాలువేరు,కానీ వాటన్నిటిని శాసిస్తూ నిరూపితమై నిర్మాణం దాల్చినది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని దానిని దైవగ్రంథ సమానంగా కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపైవుందని పిలుపునిచ్చారు.

## అమరవీరుల స్థూపాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేశా

**హైదరాబాద్, అక్షరన్యూస్ :**



ఆగష్టు 15లోగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయక పోతే ఎమ్మెల్యే పదవికి రాజీనా మాకు సిద్ధమంటూ గన్‌పార్క్ అమరవీ రుల స్థూపం వద్ద మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనా మా లేఖను ఉంచారు. ఆ తరువాత అక్కడకు చేరుకుని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్... అమరవీరుల స్థూపాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరవీరుల చావుకి కారణమైన హంతకుడు హరీష్ రావు అంటూ విరుచుకుపడ్డారు. ఉద్యమ సమయంలో నిరుద్యోగుల ను, యువతను పొట్టనపెట్టుకున్న వ్యక్తి హరీష్ రావు అని..అలాంటి వ్యక్తి అమరవీరుల స్థూపం వద్దకు రావడంతో ఈ ప్రాంతం మైల పడిందన్నారు. అందుకే పసుపు నీళ్లతో శుద్ధి చేయడం జరిగిందని చెప్పుకొ చ్చారు.10 ఏళ్లుగా హరీష్ రావుకు బీఆర్ఎస్ నాయ కులకు ఏనాడు అమరవీరుల గుర్తుకు రాలేదని మండిపడ్డారు. హరీష్‌రావు బీఆర్ఎస్‌లో ఒక జీతగాడు మాత్రమే అంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసి తీరుతారని స్పష్టం.. 2లో..

## రేవంత్,హరీశ్ బస్తీ మే సవాల్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

వేసవి హీట్‌కు తోడు తెలంగాణ రాజకీయ వేడెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లలతో ఈ హీట్ తారాస్థాయికి చేరింది. తెలం గాణ ప్రభుత్వం ఎన్నికల ముందు దొం గ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ప్రభుత్వం హామీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం లేదంటూ బీఆర్ఎస్ నేతల విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ అంశం తెలంగాణ రాజకీయాలను కుదిపే స్తోంది. పంద్రాగస్టు నాటికి తెలంగా ణలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని యాదగిరీశుడి సాక్షిగా చెబుతున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దేవుళ్ల మీద ప్రమాణం చేయడం కాదని తన భార్య బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పాలంటూ బీఆర్ఎస్ నేతలు ముఖ్య మంత్రిపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ ఖచ్చితంగా చేస్తామని హరీశ్ రావు తన రాజీనామా లేఖను సిద్ధంగా పెట్టుకోవాలని రేవంత్ సవాల్



విసిరారు. ఈ సవాల్‌కు ప్రతిస్పందిం చిన హరీశ్ రావు సికింద్రాబాద్‌లోని గన్ పార్క్‌కు చేరుకుని అమరవీరుల స్థూపం వద్ద తన రాజీనామా లేఖ అంటూ ఒకదాన్ని చూపారు. అయితే అది స్పీకర్ ఫార్మాట్‌లో లేకపోవడం గమనార్హం. అయినప్పటికీ తన రాజీ నామా లేఖను మేధావుల చేతుల్లో పెడతున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తన రాజీనామా లేఖను ఇవ్వాలని, ఆయనకు రావడానికి మొహమాటమైతే తన పీఏతోనైనా పంపించాలని హరీశ్ రావు సవాల్ విసిరారు.ఆగస్టు 15లోగా ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మోసం చేసిందని ఆరోపించారు. రైతుల కోసం తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. సోనియా గాంధీ పేరుతో రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ను తప్పుదోవ పట్టించారని ఆరోపిం చారు. హరీశ్ రావు సవాల్ పై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.. 2లో..


## మంత్రి కొండా సురేఖపై ఈసీ సీరియస్..!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



మంత్రి కొండా సురేఖపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై ఈ నెల ఒకటిన వరంగల్‌లో మంత్రి చేసిన వ్యాఖ్యలపై హెచ్చరించింది. ఎన్నికల వేళ జాగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల సంఘం వార్నింగ్ చేసింది. ఎన్నికల ప్రచారంలో కేటీఆర్‌పై మంత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు మంత్రికి ఈసీ వార్నింగ్ ఇచ్చింది. ఎన్నికల సమయంలో జాగ్రత్తగా ఉండాలని.. ఆరోపణలు చేసే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించింది. స్టార్ క్యాంపెయినర్, మంత్రిగా మరింత బాధ్యతగా ఉండాలని హితవు పలికింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ



**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్:**
గ్రేటర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య ఏకైక కుమార్తె డాక్టర్ ప్రవళిక సృజన్ ఎంబిబిఎస్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్,కంటెస్టెడ్ కామారెడ్డి ఎమ్మెల్యే,ముఖ్యమంత్రులపై వరంగల్,వారణాసి ఎంపీ అభ్యర్థి బరిగెల శివ. ఈ సందర్భంగా నూతన వదువరులను సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వుండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# రేవంత్,హరీశ బస్తీ మే సవాల్

మొదటిపేజీ తరువాయి

మరోవైపు కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం హరీశ్ పై ధ్వజమెత్తారు. తెలంగాణకు దళిత ముఖ్య మంత్రిని చేస్తానని కేసీఆర్ అన్నారని అలా చేయలేకపోతే తన మెడకాయపై తలకాయ ఉండదన్నారని గుర్తు చేశారు. ముందు హరీశ్ రావు కేసీఆర్ తలకాయ తెచ్చుకోవాలని ఎద్దేవా చేశారు. లేదంటే తలకాయ మమ్మల్నో, దళితులనో తీయమంటావా అని నిలదీశారు. ఇప్పటికే తమ ప్రభుత్వం ఐదు గ్యారెంటీలు అమలు చేసిందని గుర్తు చేశారు. కాగా హరీశ్ రాజీనామా డ్రామా విఫలమైందని రాజకీయ విశ్లేష కులు అంటున్నారు. దాదాపు తొమ్మిదిన్నరేళ్ల అధికారంలో ఉండి ఏనాడు అమరవీరుల స్థూపం వద్దకు రాని హరీశ్ రావుకు ఇప్పుడు అదొకటి ఉందని గుర్తొచ్చిందా అని నిలదీ స్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చినట్టే ఐదు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేస్తోందని గుర్తు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని గుల్ల గుల్ల చేయకుండా ఉంటే రూ.40 వేల కోట్లు ఇవ్వ డానికి తమకు ఇబ్బందే కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కాళేశ్వ రం ప్రాజెక్టు, దాని అనుబంధ బ్యారేజీల్లో బయటపడుతున్న అవకతవకలు, అవినీతిని పక్కదారి పట్టించడానికే హరీశ్ రావు రాజీనామా డ్రామాలు ఆడుతున్నారని అంటున్నారు. రాజీనామా లేఖ అంటూ హరీశ్ రావు తెచ్చింది స్పీకర్ ఫార్మాట్ లో లేదని, ఏదో పేపర్ మీద రాసినట్టు ఉందని చెబుతున్నారు. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ అని అంతా చెబుతున్నారు. బీఆర్ఎస్ ఒక్క స్థానంలోనూ గెలుచుకునే అవకాశాలు లేవని ఇప్పటికే పలు సర్వేలు తేల్చిచెప్పాయి.దీంతో కాస్తో కూస్తో ఉనికి చాటుకోవడానికే హరీశ్ రావు రాజీనామా పేరుతో అసం దర్భ సవాళ్లు విసురుతున్నారని చెబుతున్నారు. దళిత బంధు,డబుల్ బెడ్రూమ్ లంటూ డ్రామాలు ఆడి అధికా రంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ శ్రేణులకే వాటిని కట్టబెటు కున్నారని అంటున్నారు. అందువల్లే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ చిత్తయిందని గుర్తు చేస్తున్నారు. స్వయంగా కేసీఆర్ కే ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టినా ఇంకా బుద్ధి రాలేదని తండ్రీ కొడుకు కేసీఆర్,కేటీఆర్ సైలెంటుగా ఉండి హరీశ్ ను ఎగదోస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## అమరవీరుల స్థూపాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేశా

మొదటిపేజీ తరువాయి

చేశారు. హరీష్ రావు స్పీకర్ ఫార్మాట్లో కాకుండా రాజీనా మా లేఖను రాజకీయం చేశారన్నారు. హరీష్ రావు రాజీనా మా లేక వృధా కానివ్వమని.. ఆగస్టు 15 తర్వాత కచ్చితం గా రాజీనామాను ఆమోదింపజేసే బాధ్యత తానే తీసుకుం టానని తెలిపారు. శాసనసభ వ్యవహారాల మంత్రిగా పని చేసిన హరీష్‌కు రాజీనామా ఎలా చేయాలో కూడా తెలీదా అని ప్రశ్నించారు.రాజకీయం కోసం వచ్చి డ్రామాలు అడు తున్నారని విమర్శించారు. ఆగస్ట్ 15వ తేదీలోగా రూ.2ల క్షల రుణమాఫీ చేస్తే సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన్నట్లు బీఆర్ఎ స్ రద్దు చేస్తారో? లేదో? కేసీఆర్ చెప్పాలని డిమాం డ్ చేశారు. "హరీష్ రావు ఆగస్ట్ 15 తర్వాత మీ రాజీనా మా ఆమోదం చెందేలా ఎమ్మెల్సీగా నేను బాధ్యత తీసుకుంటా ను. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే దొంగలా వచ్చి వెళ్ళడం కాదు. పదేళ్లలో మీరు ఏం చేశారో చెప్పండి.. రండి ఎమ్మె ల్సీగా నేను మీకు సవాల్ విసురుతున్నాను" అంటూ బల్మూర్ వెంకట్ వ్యాఖ్యలు చేశారు.

# రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారిని పి. ప్రావీణ్య.**
**- బరిగెల శివ నామినేషన్ ఆమోదం.**
**- వరంగల్ పార్లమెంట్ బరిలో నిలిచిన బరిగెల శివ.**






**వరంగల్, జై భీమ్ న్యూస్**
సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో హన్మకొండ, జనగామ,భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు సిక్తా పట్నాయక్,షేక్ రిజ్వాన్ బాషా,భవేశ్ మిశ్రలతో కలసి నిర్వహణ. వరంగల్, 26 ఏప్రిల్ 2024 పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వరంగల్, హన్మకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారులు కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, షేక్ రిజ్వాన్ బాషా,భవేశ్ మిశ్రాలు15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గంలో గల 4 రెవెన్యూ జిల్లాలలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ కు పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ఎన్ఐసి రూపొందించిన సాఫ్ట్ వెర్ ఆన్లైన్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ రెవెన్యూ జిల్లాలోని106 వరంగల్ తూర్పు,107 వర్ధన్నపేట,103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు. జిల్లాలో పాక్షికంగా ఉన్న పాలకుర్తి,పరకాల , వరంగల్ పశ్చిమ నియోజక వర్గాలకు సంబంధించిన809 పోలింగ్ కేంద్రాలకు 3964 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో 988 మంది ప్రిసైడింగ్ అధికారులు,988 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1988 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ బూతుల వారిగా కేటాయిస్తారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓలు డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, కే శ్రీనివాస్, డి ఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, సంధ్యారాణి, రాధిక గుప్తా,వి గణేష్, శ్రీనివాస్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, ఉప ఎన్నికల అధికారులు పీయూష్ కుమార్, కే వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ సంస్థల ఫౌండర్ బరిగెల శివచే మిక్కి క్యాలెండర్ ఆవిష్కరణ




**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్:**
జై భీమ్ సంస్థల అధినేత కామారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్, ప్రస్తుత వరంగల్, వారణాసి ఎంపీ కాంటెస్టెంట్,యువ నాయకులు,రాబోయే తరానికి ఆదర్శం,జాతి కోసం ఎన్నో ఉన్నతమైన అవకాశాలను కూడా లెక్క చేయకుండా ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకున్నా స్వయం కృషితో తను నమ్ముకున్న సిద్ధంతాలకు అనుగుణంగా తన జీవిత శైలిని మార్చుకొని గుండె నిండా ధైర్యంతో జై భీమ్ నినాదం చేతపట్టుకోని మీడియా రంగంలో అతిరథ మహారధులను ఆశ్చర్య పరుస్తూ దూసుకుపోతున్న యువ నాయకుడు వారణాసి వరకు జై భీమ్ ప్రభావాన్ని తన ద్వారా వ్యాపింపచేసిన నాయకుడు, భవిష్యత్తులో మన ప్రజానాయకుడు బరిగెల శివ చేతుల మీదుగా మాదిగ ఇంటిగ్రేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎంఐసిసిఐ) క్యాలెండర్ ఆవిష్కరించబడినదని మిక్కి జనరల్ సెక్రటరీ బక్క నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్జనరల్ సెక్రటరీ బక్క నరసింహ, వైస్ ప్రెసిడెంట్స్ వి సత్యేంద్ర కుమార్, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అక్కడే ఎక్కువ నామినేషన్లు!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**
తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో ఒక ఘట్టం ముగిసింది. నామినేషన్ల స్వీకరణ గురువారం(ఏప్రిల్ 26న) పూర్తయింది. శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు సమయం ఉంది. మే 13న పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న ఫలితాలు ప్రకటిస్తారు.

**భారీగా నామినేషన్లు**
ఇదిలా ఉండగా నామినేషన్ల చివరి రోజు గురువారం(ఏప్రిల్ 26న) అన్ని నియోజక వర్గాలకు భారీగా నామినేషన్లు దాఖల య్యాయి. మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా 1,488 నామినేషన్లు వచ్చాయి. ఇక తెలంగాణలోని 17 స్థానాల్లో ప్రస్తుతం 9 బీఆర్ఎస్ ఖాతాలో ఉండగా, బీజేపీ 4, కాంగ్రెస్ 3,ఎంఐఎ1 స్థానంలో గెలిచాయి.

**షెడ్యూల్‌కు ముందే కాంగ్రెస్ స్థానాలు ఖాళీ**
ఇదిలా ఉంటే పార్లమెంటు ఎన్నికల




షెడ్యూల్‌కు ముందే కాంగ్రెస్ 2019లో తెలంగాణలో గెలిచిన మూడు లోక్‌సభ స్థానాలు ఖాళీ అయ్యాయి. రేవంత్ పోటీ చేసిన మల్కాజ్‌గిరి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలిచిన నల్గొండ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిచిన భువనగిరి స్థానాలకు వారు రాజీనామా చేశారు. ముగ్గురూ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలను కాంగ్రెస్ ఛాలెంజ్‌గా తీసుకుంది. జాతీయ నాయకత్వం కూడా భారీగా ఆశలు పెట్టుకుంది. తెలంగాణ, కర్ణాటకలో మెజారిటీ సీట్లు గెలవాలని భావిస్తోంది. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

**మల్కాజ్‌గిరిలో అత్యధిక నామినేషన్లు**
ఇదిలా ఉండగా,2019లో రేవంత్‌రెడ్డి పోటీ చేసిన మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానానికి ఈసారి డిమాండ్ పెరిగింది. మినీ ఇండియాగా భావించే ఇక్కడ అన్నిరకాల ప్రజలు ఉంటారు. అన్ని రాష్ట్రాలవారు ఉంటారు. దీంతో ఇక్కడి నుంచి పోటీచేస్తే స్థానికత అంశం ప్రభావం చూపదని చాలా మంది భావిస్తారు. అందుకే ఈసారి ఇక్కడి నుంచి రాష్ట్రంలోనే అత్యధికంగా 177 నామినేషన్లు దాఖలయ్యాయి. దీని తర్వాత నల్గొండ, భువనగిరి నియోజకవర్గాలు రెండో స్థానంలో నిలిచాయి. ఈ నియోజక వర్గాల్లో 114 చొప్పున నామినేషన్లు దాఖల య్యాయి. ఇత మూడో స్థానంలో పెద్దపల్లి లోక్‌సభ స్థానం నిలిచింది. ఇక్కడ 109 నామినేషన్లు వచ్చాయి.

**మిగతా నియోజకవర్గాల్లో ఇలా**
ఇక రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలకు దాఖలైన నామినేషన్లు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ -42, కరీంనగర్ -94, నిజామాబాద్-90, జహీరాబాద్-68, మెదక్-90, సికింద్రాబాద్-75, హైదరాబాద్-85, చేవెళ్ల-88, మహబూబ్‌నగర్-72, వరంగల్-89, మహబూబాబాద్-56, ఖమ్మం-72 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# ప్రియుడు అక్కతో కల్సి యజమాని ఇంటికి కన్నం వేసిన పనిమనిషి

**వరంగల్, జై భీమ్ క్రైమ్ న్యూస్:**
తాను పనిచేస్తున్న యజమాని ఇంటిలోనే ప్రియుడు, అక్కతో కల్సి చోరికి పాల్పడిన ముగ్గురు నిందితులను సుబేదారి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరి నుండి సుమారు 38 లక్షల విలువ గల నాలుగు వందల డబ్బై గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కత్రి కళ్యాణి అలియాస్ తునిగర్ కళ(28), వృత్తి కూలి (పని మనిషి ) బిల్యా నాయక్ తండా, హుజూర్ నగర్ సూర్యాపేట, ప్రస్తుతం నివాసం రంగశాయిపేట్, వరంగల్ జిల్లా, మూడు చంటి( 22) ఆటో డ్రైవర్ గ్రామం మూడు తండ, గొల్లపల్లి, ఛంద్రుగొండ, నెక్కొండ. ప్రస్తుతం నివాసం దీనదయాళ్ నగర్, హన్మకొండ జిల్లా. 3) మౌర్య సునీత, వయస్సు 34 ,వృత్తి కూలి (పని మనిషి), నివాసం ఆవుసల తండా, జామతండ, నైనాల, నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో ఒకరైన కత్రి కళ్యాణి అలియాస్ తునిగర్ కళ, హనుమకొండలోని సంతోష్ నగర్ లో నివాసం వుంటున్న డాక్టర్ కీసర ఇంద్రారెడ్డిలో ఇంటి గత కొద్ది కాలంగా పనిమనిషిగా పనిచేస్తున్నది. ఇదే సమయంలో నిందితురాలు తన యజమాని ఇంటిలో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను ఉన్నట్లుగా గుర్తించిన నిందితురాలు తన యజమాని ఇంటిలో బంగారాన్ని చోరీ చేయడం ద్వారా సులభం డబ్బుతో సంపాదించడం తో జల్సా జీవితాన్ని గాడపాలానే ఆశ కలిగింది. దీనితో నిందితురాలు గత ఫిబ్రవరి నెల లో మిగితా నిందితురాలైన తన ప్రియుడు మూడు చంటి, అక్క సునీతతో కల్సి తన యజమాని ఇంటిలోని సుమారు 650 గ్రాముల బంగారు ఆభరణాలను నాలుగు దాఫాలుగా చోరికి చేసింది. చోరీ చేసిన బంగారాన్ని నిందితులు అమ్మి ఒక కారును కొనుగోలు చేశారు. తన ఇంటిలో బంగారు ఆభరణాలు చోరీ అయినట్లుగా ఇంటి యజమాని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితులను గుర్తించిన పోలీసులు. శుక్రవారం రోజున ఉదయం సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తన సిబ్బందితో కల్సి ఫారెస్ట్ కార్యాలయము ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా వస్తున్న కారులో పోలీసులు తనిఖీ చేయగా కారులో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు డాక్టర్ ఇంటిలో పాల్పడిన చోరిని అంగీకరించారు. నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డీసీపీ అబ్దుల్ బారి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.







# భార్య ఆస్తిపై భర్తకు హక్కు లేదు



**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్:**
భార్యాభర్తల ఆస్తికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. భార్య ఆస్తిపై భర్తకు ఎలాంటి నియంత్రణ ఉండదని, కష్టకాలంలో దాన్ని ఉపయోగించుకోవచ్చని కోర్టు పేర్కొంది. ఉపయోగించుకున్న తర్వాత భార్యకు నగదు తిరిగి ఇవ్వడం భర్త నైతిక బాధ్యత అని కోర్టు పేర్కొంది. కేరళకు చెందిన ఓ మహిళ భర్త అప్పులు చేయడంతో.. తన భార్యకు పుట్టింటి వారు పెట్టిన రూ. 25 లక్షల విలువైన బంగారాన్ని వాడుకున్నాడు. దీంతో ఆ మహిళ కోర్టును ఆశ్రయించగా.. పై విధంగా తీర్పు వెలువరించింది.

# కూకట్ పల్లిలో భారీ అగ్నిప్రమాదం




**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్:**
కూకట్‌పల్లిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించి, రెండు షాపులు, 10కి పైగా వాహా నాలు దగ్ధం అయ్యాయి. హైదరాబాద్ కూకట్ పల్లి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ కూలర్ల షాపులో.. షాపు మూసివేసిన అనంతరం గురువారం రాత్రి 11 గంటల సమయంలో మంటలు అంటుకున్నట్టు తెలిసింది.. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో పక్కనే ఉన్న టైరు పంక్చర్ షాపుకు మంటలు అంటుకున్నాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఎంతకీ మంటలు ఆరకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఆ మంటలు వేగంగా వ్యాపిస్తూ.. ఆ పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని 10 ద్విచక్ర వాహానాలకు మంటలు అంటుకున్నాయి. ఈ లోపు ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సత్వర చర్యలు తీసుకోవడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరలేదు. కానీ ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు తెలిపారు. అలా గే ప్రమాదానికి సంబందించి న కారణాలు తెలియరాలేద నితెలిసింది. ఈ ప్రమాదంపై కేసు నమో దు చేసుకొని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు



**వికారాబాద్, జై భీమ్ న్యూస్**
పరిగి నియోజక వర్గం దోమ మండలం మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ ఖాజామియా మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగి గాయాలతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అతని ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని అతని వైద్య ఖర్చుల కోసం భార్య బిస్మిల్లా కి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్, లింగయ్య, శివ, శ్రీకాంత్, మహేందర్, రాములు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లంక శేఖర్‌పై రౌడీ షీట్ ఓపెన్ చేసిన ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్

**కరీంనగర్ జిల్లా , జై భీమ్ న్యూస్**
కరీంనగర్ నగరంలో విద్యారణ్యపురి రోడ్ నెంబర్ మూడు కు చెందిన లంక శేఖర్ (52) పై శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీట్ ఓపెన్ చేశామని ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వరుస నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగచేస్తూ ప్రజల శాంతికి భంగం కలిగించడమే కాకుండా, బెదిరింపులకు గురిచేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ప్రతిపాదన మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ అనుమతించగా రౌడీ షీట్ ఓపెన్ చేసి అతని కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇప్పటి వరకు నాలుగు కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

# గురుకుల డిగ్రీ విద్యార్థులకు ఉచిత మోటివేషన్ తరగతులు




**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్ :**
కరీంనగర్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలి అన్నారు. విద్యార్థులు జీవితం లో గొప్పగా ఎదుగాలంటే తమకు ఉన్న సమయాన్ని ఏ విదంగా ఉపయోగించుకోవాలో ఉదాహరనాలతో వివరించారు. ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదుగాలంటే ఆలోచన విధానాన్ని పెంపోందించుకోవాలని ఆలోచనలను ఆచరణలో పెట్టె విధానాలను కథలతో వివరించారు. విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఉపయోగించుకవిద్యార్థులు తమలో ఉన్న టాలెంట్ ఏంటో గుర్తించి దానిమీద ఫోకస్ పెడితే ఎన్నో అద్భుతాలు సాధించవచ్చు అని అన్నారు. సాయిబాబు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో గొప్ప స్థానంలో ఉండాలంటే విద్యార్తిగా ఉన్నప్పుడే నిర్థిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వెంకట్రావు ని, తిరుపతి, సాయిబాబుని ఘనంగా సత్కరించారు. విద్యార్థులు మాట్లాడుతూ చాలా కొత్త విషయాలు నేర్చుకున్నామని ఇంపాక్ట్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలియచేసారు.

# పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత



**జనగామ జిల్లా, జై భీమ్ న్యూస్:**
మండల కేంద్రంలోఐదు నెలల క్రితం పాలకుర్తి కి చెందిన పెద్ది రాహుల్ అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోగా జఫర్ గడ్ పోలీస్ స్టేషన్లోలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఐదు నెలల తర్వాత తన ఫోను రికవర్ చేసి అప్పగించడం జరిగింది. ఫోన్ రికవరీలో ప్రతిభ కనబరిచిన సిబ్బంది పూర్ణచందర్ ను ఎస్ఐ రవి యాదవ్ అభినందించారు.

# ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలి







**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్ :**
లోక్ సభ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు ఉపయోగపడే ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను గడువులోగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బిఎల్వోలు, సూపర్వైజర్లను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రాంనగర్‌లోని పోలింగ్ కేంద్రాలైన 225, 237, లష్కర్ బజార్‌లోని పోలింగ్ కేంద్రం 18 పరిధిలో జరుగుతున్న ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలతో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సంబంధిత ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పులను బిఎల్ఓలు అందజేయాలని, ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లు, సంబంధిత కుటుంబ సభ్యులకు అందించాలని పేర్కొన్నారు. ఏక మొత్తంలో ఎవరికీ కూడా ఓటరు సమాచార స్లిప్పులను అందించొద్దని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలకు పలు సూచనలు చేశారు. గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అదేవి ధంగా హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ సంబంధించిన పోలింగ్ సామగ్రి కిట్లను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను ఆర్డీవోను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, స్థానిక తహసిల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ కృష్ణ, బిఎల్ఓ సూపర్వైజర్లు రాకేష్, శ్యాంసుందర్, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను ఉల్లంగించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**
బెంగళూరులోని మల్లేశ్వరంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయం ఎదురుగా 5 పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ.. బీజేపీ పార్టీ కార్యాలయంపై ఎగురుతున్న జెండాలు, నేమ్ బోర్డులను ఎన్నికల అధికారులు మూసివేయలేదు. రాష్ట్ర ఎన్నికల అధికారులకు సమాచారం, ఫిర్యాదులు అందజేసినా.. బీజేపీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఓటర్లను ప్రభావితం చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ మల్లేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టన్నగౌడ్ మీడియా ముందు ఆరోపించారు.బీజేపీ పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న అన్ని జెండాలను వెంటనే తొలగించకుంటే కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

# మోడీ ముస్లిం రిజర్వేషన్‌లపైన అబద్ధ ప్రచారం



**కరీంనగర్, జై భీమ్ న్యూస్ :**
పదేళ్లు చేసిందేమి లేక ఓటమి అంచుల్లో ఉన్న మోడీ ఉత్తరదిన ప్రజా ఆగ్రహం స్పష్టంగా కనిపిస్తుండటం తో కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడితే ఓట్లు రాలుతాయి ఏమోనాని భ్రాహ్మపడుతున్నాడు అందులో భాగంగా రాజస్థాన్‌లో జరిగిన ఓ ర్యాలీలో బాధ్యతరహిత్యం గా మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్‌ల గురించి అబద్దా ప్రచారం చెయ్యడం జరిగింది. వాస్తవానికి ముస్లిం సమాజంలో 60శాతం వివిధ వృత్తుల పైన ఆధారపడ్డారు విద్య, పరంగా ఆర్థికంగా మరియు సామజికంగా ఎస్సీ ఎస్టీ ల కంటే వెనకబడి ఉన్నా కారణంగా 1960 నుండి వీరికి వెనకబడిన వర్గాల్లో చేర్చాలని డిమాండ్ ఉంది. అంతకు ముందు 1936 నుండి పాస్మాందా ముస్లిం లతో పాటు 96 కులాలు ఎస్సీ రిజర్వేషన్లు పొందేవి 1950లో పాస్మాందా ముస్లిం తెగలను తొలగించడం జరిగింది. 1994 లో ఆగస్టులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డీ పేద ముస్లిం తెగలను ఓబీసీ జాబితా లో చేర్చుతు జీవో చేశారు. కానీ అమలుకు కాలేదు ముస్లింలలో ఉన్న వెనకబాటును గుర్తించేందుకు జస్టిస్ పుట్టుస్వామి కమిషన్ వెయ్యడం జరిగింది. కమిషన్ నివేదిక 2003లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కు సమర్పించింది కానీ ఆ నివేదిక బహిర్గతం చెయ్యలేదు. 2004లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది వై స్ రాజశేఖరరెడ్డి మేనిపెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేస్తూ నవంబర్ 2004 లో జస్టిస్ సుబ్రహ్మణ్యం కమిషన్ ను పునర్నిర్మించింది. అందరికి కంటే వెనకబాటులో ఉన్న 14 పేద సంచార (పాస్మాందా) ముస్లిం తెగలకు 5శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిసి జాబితా లో కొత్త కేటగిరి –ఇ ను సృష్టించడమైనది. కోర్టు సూచనలు చేస్తూ 50శాతం సీలింగ్ కోట కారణంగా 4శాతంకు కుదించి ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఇక్కడ గమనించాల్సింది ఇక్కడ అప్పటికే ఉన్న కేటగిరిలు ఎ నుండి డీ వరకు 25శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టిలకు 6శాతం, రిజర్వేషన్ లకు ముట్టుకోవడం జరగలేదు. నవంబర్ 2005 లో ఐదు గురు సభ్యులతో కూడిన హై కోర్టు ప్రభుత్వ ఉత్తర్వులు నిలుపుదల తీర్పు ఇచ్చింది.

జులై 2007 జస్టిస్ సుబ్రహ్మణ్యం కమిషన్ నివేదిక ఆధారంగా వైయస్ రాజశేఖరరెడ్డి వెనకబడ్డ అచ్చుకట్టలవండ్లు , సింగళి, సింగంవాళ్ళు , అచ్చుపనివాళ్ళు , అచ్చుకట్టువారు ,అత్తర్ సాయబులు, అత్తారోళ్లు ముస్లిం ధోబీ/ ధోబీ ముసల్మాన్, ముస్లిం రజకులు, ఫకీర్, బుడ్బుడ్కిఫకీర్, ఘంటి ఫకీర్, ఘంటా ఫకీర్లు, దర్వేష్ ఫకీర్ గారడీ ముస్లిం, గారడీ సాయిబులు, పాములవాళ్ళు, కనికట్టువాళ్ళు, గారాడోళ్ళు,గోసంగి ముస్లిం, ఫకీర్ సాయెబులు గుడ్డి, ఎలుగువాళ్ళు,ఎలుగుబంటువాళ్ళు , కీలుగుర్రాలవాళ్ళు హజం,నాయి ముస్లిం, నవిద్ లబ్బి, లబ్బాయి, లబ్బన్, లబ్బా పకీర్ల, బోరేవాలె, డేరఫకీర్లు, బొంతల, ఖురేషి, ఖాసబ్, మరాటీ ఖాసబ్, షేక్/ షేక్, సిద్ధి, యాబా, హబ్షి, జాసి, జింకా సాయిబులు, తూరక కాశ వాళ్ళను విద్యాపరంగా, ఆర్థికంగా, సామజికంగా వెనకబాటు గుర్తించి ఈ 14 తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తూ మరొక ఆర్డినేన్స్ విడుదల చెయ్యడం జరిగింది. ముస్లింలలో సామజికంగా విద్యాపరంగా ఉన్నంతంగా పరిగణించబడే మొగల్, పఠాన్, ఖాన్, సయ్యద్, బోహ్రా, ఖోజా, ఇరానీ,సియా, ఇలా 13 తెగల కు రిజర్వేషన్లలో అవకాశం కల్పించడం జరగలేదు.తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు 4శాతం నుండి 12శాతం కు పెంచుతానని మైనారిటీలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. తర్వాత ముఖ్యమంత్రి అయినా కే చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీ మేరకు రాష్టంలో దాదాపు 14శాతం – 15శాతం వరకు ఉన్న ముస్లింజనాభాలో 80శాతం చాలా వెనకబడి ఉన్నారని పలు కమిషన్లు కమిటీల నివేదికల ఆధారంగా అసెంబ్లీ లో 12శాతం రిజర్వేషన్ తీర్మానం చేసి కేంద్రంకు పంపడం జరిగింది. బిఎస్ రాములు కమిషన్ రాష్టంలో వివిధ సంఘల నాయకులు, వివిధ రాజకీయనాయకులు, మేధావి వర్గాల నుండి 52,000 సానుకూల నివేదికలు సేకరించి తుది నివేదిక రూపొందించింది. నివేదికలో 80శాతం ముస్లింలు చాలా వెనకబడి ఉన్నది స్పష్టంగా తెలపడం జరిగింది. జస్టిస్ పుట్టుస్వామి కమిషన్,సచ్చర్ కమిటీ, సుబ్రహ్మణ్యం కమిషన్, బి ఎస్ రాములు కమిషన్లు అన్ని కూడా ముస్లిం తెగలలో ఉన్న పేదరికం చాలా స్పష్టంగా తెలియజేసాయి. నివేదిక ల ఆధారముగా రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. ఇక్కడ మత పరంగా ఇవ్వడము అస్సలు జరగలేదు అని అందరికి తెలిసినదే అయిన విభజన రాజకీయాలు చెయ్యడంలో అరితేరిన బీజేపీ అబద్ద ప్రచారాలు చేసి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తుంది. ఒక ప్రక్కన మోడీ పాస్మాందా ముస్లింల అభివృద్ధి బీజేపీ మాత్రమే చేస్తుంది అంటూనే మరో పక్క పాస్మాందా ముస్లింల రిజర్వేషన్ల పైన దిగజారుడు వాఖ్యలు చెయ్యడం రెండు నాల్కలా ధోరణికి అద్దం పడుతుంది. కుల, మత, ప్రాంత,బందుప్రీతి, లేకుండా పాలన కొనసాగిస్తాను" అని రాజ్యాంగం పైన ప్రమాణం చేసి ఇలాంటి వివాదాస్పద స్పీచ్ లు ఇస్తూ ఎన్నికల నియామవాళి ని ఉల్లంగించే వారి పైన ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలి కుల మతలను రాజకీయలకు వాడుకునే వారికీ ఏ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించ కుడదు అని సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షబ్బీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎండీ తాజుద్దీన్,జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండీ కలిమోద్దీన్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ నూరుద్దీన్, సంచార ముస్లిం జిల్లా అధ్యక్షులు ఎండీ దావుద్, సంచార ముస్లిం జిల్లా యూత్ ప్రెసిడెంట్ మరియు కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అలీ పాషా, కొత్తపల్లి మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఇమామ్, మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, వాజీద్, జమీర్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో డైనమిక్ తనిఖీలు





**వేములవాడ, జై భీమ్ న్యూస్:**
లోక్ సభ ఎన్నికల సందర్భంగా వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ బస్టాండ్ వద్ద నాకబందిలో భాగంగా ఏర్పాటు చేసిన వాహన తనిఖీల్లో పాల్గొని సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేపట్టాలని సిబ్బందికి అధికారులకి సూచించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు, మాధకద్రవ్యలు , ప్రలోబపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిలా సరిహద్దుల్లో ,పట్టణాల్లో, మండల కేంద్రాల్లో డైనమిక్ తనిఖీలు, నకబంది ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.సీజ్ చేసిన నగదుకు సంబంధించి సరైన ధ్రువ పత్రలు చూపించగా గ్రీవెన్స్ కమిటీకి రెండు రోజుల్లో రిలీస్ చేయడం జరుగుతుంద న్నారు. ప్రజలకు విజ్ఞప్తి ఐబై వెలకంటే ఎక్కువ నగదు తీసుకవేళ్ళేవారు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ని డిఎస్పీ నాగేం ద్రచరి, ఆర్డీవో రాజేశ్వర్, మహేష్‌తో కలసి పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచారి, పట్టణ సి.ఐ వీరప్రసాద్, ఎస్ఐ అంజయ్య, గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్, పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవానికి-కాంగ్రెస్ పార్టీకి యుద్ధం..

**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్ :**
దళిత సంఘాలు అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి ముఖ్య అతిథిగారాష్ట్ర దళిత సంఘాల సీనియర్ నాయకులు కంసాల శ్రీనివాస్ ని ఆహ్వానించగా తను హాజరై దళిత సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించినారు తను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలను కాంగ్రెస్ పార్టీ విస్మరించి అవమాన పరచినదని తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ పార్లమెంటు స్థానాలలో కనీసం ఒక్క సీటును కూడా మాదిగలకు కేటాయించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారంగా వ్యవహరించిందని చట్ట సభల్లో మాదిగలను అడుగుపెట్టకుండా చేసి నామినేటెడ్ పదవులు ఇస్తానని మాదిగ నాయకులను పిలిచి రేవంత్ రెడ్డి బుజ్జగించినంత మాత్రాన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం పట్ల తప్పకుండా ఈసారి మాదిగలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని తెలంగాణలో మాదిగల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ కూడా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతి పట్ల పక్షపాత ధోరణినే. చూపిస్తున్నది. మాదిగలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.బిజెపి పార్టీ 370 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామంటూ చెప్తున్నది.రాజ్యాంగాన్ని కేవలం అంబేద్కర్ రాయడాన్ని జీర్ణించుకోలేని మనువాదుల బిజెపి పార్టీ నరేంద్ర మోడీ,అమిత్ షాలు కలిసి రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి అంబేద్కర్ యొక్క పేరు కనుమరుగు చేయాలని చూస్తున్నది.కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం చెప్పేలా కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మాదిగ బిడ్డ పని చేయాలని కోరారు.మాదిగ జాతి ఆత్మగౌరవానికి కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలకు జరుగుతున్న ఈ యుద్ధంలో అంతిమంగా మాదిగలే విజయం సాధించా లని ఆ దిశగా కరీంనగర్ పార్లమెంట్ పరిధి లో కాంగ్రెస్ బిజెపిల డిపాజిట్ గల్లంతు చేసి బిఆర్ఎస్ అభ్యర్థి మాదిగల పట్ల సానుకూల వైఖరి మాదిగల అభివృద్ధి కోరుకునే మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్‌కి సంపూర్ణ మద్దతును మనమం దరం ఇవ్వాలని అత్యధిక మెజార్టీతో గెలిపి ంచి మాదిగలను అవమానపరిచి మాది గలకు అన్యాయం చేసిన ఇతర పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రతి మాదిగ ఇంటి గడప గడపకి వెళ్ళి అంబేద్కర్



రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి వైఖరి మాదిగ జాతికి ఒక్క సీటు కూడా ఇవ్వకుండా అవమానపరచిన కాంగ్రెస్ పార్టీల వైఖరిని తెలియజేసేలా కార్యచరణ చేపడతాం.ఈ కార్యక్రమంలో దళిత సంఘా ల నాయకులు ధర్పల్లి క్రాంతి,కల్లేపల్లి నవీన్,ఆసంపల్లి వినయ్, ధర్పల్లి అంజి, చిలుముల మహేందర్, నీరుకుల్లా రమేష్, మోదుంపల్లి ఆంజనేయులు, రాగటి రాజు,పవన్,శ్రావణ్,ఖలీం, తిరుపతి, శ్రావణ్, పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**
శుక్రవారం కర్ణాటక రాష్ట్రంలోని 14లోక్ సభ నియోజక వర్గాల్లో ఎన్నికలు జరిగాయి. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ అభ్యర్థిగా పి సి మోహన్ పోటీలో ఉన్నారు ఆయనకు మద్దతుగా మాజీ మంత్రి అరవింద లింబావాలి ఆయన ధర్మపత్ని మరియు మహదేవ్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మంజుల అరవింద లింబావళి, కుమారుడు మయూర్ లింబావళి కుమార్తె రేణుకతో కలిసి సివి రామన్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం జీవన్ భీమానగర్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా అరవింద లింబావాలి మాట్లాడుతూ.. ఈ లోక్‌సభ ఎన్నికలు దేశానికి అత్యంత కీలకమైన తరుణం. దేశ అభివృద్ధి, భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. గత పదేళ్లలో మన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, ఓటర్లందరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి మరియు బిజెపికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.

## ఓటు వేసిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**
ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ముఖ్యమంత్రి చంద్రు శుక్రవారం తన సతీమణితో కలిసి జేపీ నగర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

# ఎన్నికల బరి నుండి మాజీ ఎంపీ మంద జగన్నాథం ఔట్

**హైద్రాబాద్, జై భీ న్యూస్**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మాజీ ఎంపీ, బీఎస్పీ అభ్యర్థి మంద జగన్నాథం నామినేషన్ తిరస్కరణకు గురైంది. అధికారులు శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను చేపట్టారు. మంద తన నామినేషన్‌లో బీఎస్పీ అభ్యర్థిగా పేర్కొని బీ ఫామ్ సమర్పించకపోవడం, బీఎస్పీ బీ ఫామ్ యూసుఫ్ అనే వ్యక్తికి కేటాయించడంతో అధికారులు ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండాలనుకున్న కనీసం 10 మంది ఓటర్లు ప్రతిపాదించాలి. కానీ కేవలం ఐదుగురు మాత్రమే ప్రతిపాదించడంతో.. మంద జగన్నాథం స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండే అవకాశాన్ని కోల్పోయారు. మంద జగన్నాథం ఇటీవలనే బీఎస్పీలో చేరి తప్పనిసరిగా పోటీలో ఉంటానని ప్రకటించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మంద జగన్నాథం నామినేషన్ తిరస్కరణకు గురి కావడం చర్చనీయాంశంగా మారింది..

# సీతారాముల మందిరానికి భూమి పూజ



**ఐనవోలు, జై భీమ్ న్యూస్:**
ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలో బోడగుట్టపై నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతా రాములు ఆలయానికి శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కద్దూరి రాజు,మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గిర్క రాజు,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మామిండ్ల సంపత్,బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతల అశోక్,మాజీ ఉపసర్పంచ్‌కొట్టం రాజు,యాదవ సంఘం అధ్యక్షులు రాజు, రాజారపు రమేష్,గోనె కుమారస్వామి, పొన్నాల రాజు, గోనె రమణ మిరియాల సంతోష్, మిరియాల రాజ్ కుమార్ , రాజారపు రాజశేఖర్, రాజారపు రవితేజ, ఆడెపు విక్రమ్, ఆడెపు సతీష్, పెండ్లి సంపత్, పెండ్లి మల్లారెడ్డి, పెండ్లి కిరణ్, కొనకటి శంకర్ రెడ్డి, గోనె శంకర్, మరాటి రమేష్, గూడ సునీల్,కత్తుల రమేష్,మజ్జిగ రమేష్,మజ్జిగ రాజ్ కుమార్, బిట్కూరు ధనుష్,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిక్షణ కాలంలో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి
# జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**
హనుమకొండ జిల్లా ట్రైనీ కలెక్టర్‌గా శ్రద్ధా శుక్లా తన శిక్షణాకాలంలో అంకితభావంతో పనిచేశారని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా శిక్షణకాలం పూర్తి కావడంతో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ గా శ్రద్ధా శుక్లా అన్ని శాఖల అధికారులతో కలిసి మెలిసి పనిచేసి వారి నుంచి ఆయా శాఖల వివరాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారని అన్నారు. భవిష్యత్తులో మంచి అధికారిగా గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని ప్రశంసించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ తన శిక్షణ కాలంలో జిల్లా కలెక్టర్ తో పాటు, అన్ని శాఖల అధికారుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలు ముమ్ముందు తనకి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లాను శాలువాలు, జ్ఞాపిక లతో కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్, పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నిరసనలతో భగ్గుమన్న అర్జెంటీనా

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

మితవాద జేవియర్ మిలే ప్రభుత్వ పొదుపు చర్యలపై అర్జెంటీనా విద్యార్థి లోకం భగ్గుమంది. ఉన్నత విద్యకు బడ్జెట్‌లో ఎడా పెడా కోత పెట్టడం, ప్రభుత్వ యూనివర్సిటీ వ్యవస్థను నిర్వీర్యం చేసే మిలే నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో ప్లాజా డి మేయాలో మంగళవారం విద్యార్థులు భారీ మార్చ్ నిర్వహించారు. ‘ మా కలలను భగం చేయడానికి మీరెవరు?’ ‘మా భవిష్యత్తును చిదిమేసే అధికారం మీకెవరిచ్చారు?’ , ‘దేశం అమ్మకానికి సిద్ధంగా లేదు’ అన్న నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. విద్యార్థుల ఆందోళనకు మానవ హక్కుల గ్రూపులు, కార్మిక సంఘాలు, వామపక్షాలు తమ పూర్తి మద్దతు ప్రకటించాయి. నిరసనకారులతో ప్లాజా డిమేయా కిక్కిరిసిపోయింది. ఈ మార్చ్‌నుద్దేశించి అర్జెంటీనా యూనివర్సిటీ ఫెడరేషన్ అధ్యక్షుడు పీరా ఫెర్నాండెజ్ డి పికోలి మాట్లాడుతూ, ద్రవ్యోల్బణం కనివిని ఎరుగని రీతిలో పెరిగిపోయిన ఈ స్థితిలో బడ్జెట్‌లో ఉన్నత విద్యకు నిధులు పెంచాల్సింది పోయి కోత పెట్టడం దారుణమని అన్నారు. విద్యా హక్కు మానవ హక్కు అని , అసమానతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించే విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.. పబ్లిక్ యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేసే మిలే ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాల్సిన అవసరముందన్నారు. ఈ ఉద్యమానికి బయట నుంచి మద్దతు ఇస్తున్న పౌర సమాజానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విద్యకు ఈ ఏడాది కేటాయించిన బడ్జెట్ ఆరు మాసాలకు కూడా చాలదని నేషనల్ ఇంటర్నల్ యూనివర్సిటీ కౌన్సిల్ వ్యాఖ్యానించింది. నిధుల కొరత వల్ల యూనివర్సిటీల్లో కొన్ని ఫ్యాకల్టీలు కొత్తగా చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను బాగా కుదించేశాయి. లేబొరేటరీలకు అవసరమైన



సామాగ్రి కూడా తెప్పించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ప్రభుత్వ యూనివర్సిటీలు సంక్షోభంలో పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నా ప్రభుత్వ వర్సిటీలను కాపాడుకోవాలని అన్నారు. ఈ నిరసనలపై మాజీ యూనివర్సిటీ ప్రొఫెసర్, పచ్చి మితవాది అయిన మిలే స్పందిస్తూ, మార్పును అడ్డుకోవడమే వీరి పని అని, నిరసనలో పాల్గొన్నవారంతా పాత ముఖాలేనని హేళన చేశారు. తన ప్రైవేటీకరణ విధానాలను సమర్థించుకున్నారు. మిలే ప్రభుత్వం పొదుపు చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకుంటే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు.

# అల్టిమేటం జారీ చేస్తామంటే కుదరదు



**జై భీమ్ న్యూస్ డెస్క్:**

"చైనాకు అల్టిమేటం జారీ చేయడానికి బ్లింకెన్ ఇక్కడకు వచ్చి ఉన్నట్లైతే, మేము ఆయనకు లొంగిపోం, మా ప్రధాన సమస్యలపై రాజీపడే ప్రసక్తే లేదు" అని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. షాంఘైలో, బ్లింకెన్ "చైనా వాణిజ్య విధానాలు, మార్కెటేతర ఆర్థిక విధానాలపై ఆందోళనలు" లేవనెత్తినట్లు వచ్చిన వార్తలపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా ఎల్లప్పుడూ మార్కెట్ సూత్రాలకు అనుగుణంగా ఆర్థిక , వాణిజ్య సహకారాన్ని నిర్వహిస్తుందని, బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థకు దఢంగా మద్దతు ఇస్తుందని, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.. చైనా-అమెరికా ఆర్థిక, వాణిజ్య సంబంధాల ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన అభివద్ధికి అనుకూలమైన పరిస్థితులను సష్టించడానికి అమెరికా చైనాతో కలిసి పనిచేస్తుందని అన్నారు. . చైనాలో తన మూడు రోజుల పర్యటనను ప్రారంభించడానికి ముందు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ చైనా కమ్యూనిస్టు పార్టీ షాంఘై చీఫ్ చెన్ జినింగ్‌తో బుధవారం సమావేశమయ్యారు. చైనా-అమెరికా సంబంధాలను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. అయితే

ఈ బాధ్యత చైనా , అమెరికా రెండింటిపైనా ఉంది, కాబట్టి ఇది క్రమం, విధేయత కంటే సమాన స్థాయి కమ్యూనికేషన్‌లో ఉండాలని చైనా పరిశీలకులు చెప్పారు, బ్లింకెన్ పర్యటన చైనాను బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని చైనా భావిస్తోంది. బ్లింకెన్ పర్యటన సందర్భంగా అయిదు అంశాలపై చైనా తన వైఖరిని స్పష్టం చేసింది. చైనాలో మానవ హక్కుల గురించి అమెరికా అసత్య ప్రచారం మానుకోవాలని, దక్షిణ చైనా సముద్రం, తైవాన్ వంటి అంశాలపై చైనా సార్వ భౌమత్వానికి భంగం కలిగించే ఎటువంటి జోక్యాన్ని అనుమతించేది లేదని చెప్పింది. వాణిజ్య సంబంధాలు, ఆంక్షలకు సంబంధించిన అంశాలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పింది. వాణిజ్యంలో ప్రతిష్టంభనను తొలగించే అంశంపై ఇప్పటికే రెండు దఫాల చర్చలు జరిగాయి.

## శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ
# మ్యానిఫెస్టో విడుదల

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

శరద్ పవార్ నేతత్వంలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) మ్యానిఫెస్టో విడుదల చేసింది. ‘శపత్‌నామా’ పేరుతో గురువారం ఆ పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ విడుదల చేశారు. మ్యానిఫెస్టోలో మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. మహిళల భద్రత కోసం వారికి సంబంధించిన సైబర్ చట్టాలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని, కులగణన చేపడతామని, రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అప్రెంటీస్‌షిప్ హక్కు, ఉద్యోగాలలో మహిళలకు 50 రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొంది. జమ్మూకాశ్మీర్‌కి పూర్తి రాష్ట్ర హోదాకు మద్దతు ఇస్తామని, ‘ఒకే దేశం.. ఒకే ఎన్నికలు’ని తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని పెంచడానికి రాజ్యాంగ సవరణను చేస్తామని, ప్రభుత్వ రంగాలలో కాంట్రాక్ట్ కార్మికులను నిషేధిస్తామని, కార్మికుల ప్రయోజనాలను చట్టబద్ధంగా పరిరక్షిస్తామని పేర్కొంది. పౌరసత్వ (సవరణ) చట్టం (సీఏఏ), జాతీయ పౌరసత్వ నమోదు (ఎన్‌ఆర్‌సీ), యూఏపీఏ చట్టాలను సమీక్షించి మార్పులను ప్రతిపాదిస్తామని పేర్కొంది. ఇతర చట్టాలు రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమైనవని తెలిపింది. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలకు అధికారం కల్పించడం, విద్యుత్ పంపిణీని సమీక్షించడం, రాజ్యాంగ సవరణలను అమలు చేస్తామని తెలిపింది.

# పాలస్తీనియన్లకు అమెరికా విద్యార్థుల సంఘీభావం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ సైన్యం దాడులను వ్యతిరేకిస్తూ అమెరికాలో విద్యార్థుల నిరసనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. గాజాలో మారణహోమాన్ని వెంటనే ఆపాలని, ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ విశ్వవిద్యాలయాల్లో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. వందలాది మంది ర్యాలీల్లో పాల్గొంటున్నారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలియజేస్తున్నారు. ముందస్తుగా అనుమతి లేకుండా వర్సిటీ ప్రాంగణాల్లో శిబిరాలు ఏర్పాటు చేసుకొని, నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఒక్కరోజే 100 మందికిపైగా విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు.

# బంగారం కొనలేని స్థితిలో మహిళలు

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

భారీగా పెరుగుతున్న ధరలతో దేశంలో అనేక మంది మహిళలు బంగారం కొనలేని స్థితిలో ఉన్నా రని, ఇక ‘మంగళసూత్రాలు’ గురించి మాట్లాడం ఎందుకని ప్రధానమంత్రి మోడీని ఆర్జేడీ నాయకులు తేజస్వియాదవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల నుంచి మంగళసూత్రాలను కూడా లాగివేసుకుంటుందని మోడీ చేసిన ఆరోపణలకు స్పందిస్తూ తేజస్వి యాదవ్‌పై విధంగా స్పందించారు. పాట్నాలో విలేకరులతో తేజస్వి యాదవ్ మాట్లాడుతూ.. ‘కోవిడ్ మహమ్మారి సమయంలోనూ, నోట్ల రద్దు తరు వాత, పుల్వామా ఉగ్రదాడి, సరిహద్దుల్లో ఘర్షణల కారణంగా అనేక మంది మహిళల మంగళసూత్రాలు తెగి పడ్డాయి. వీటికి ఎవరు బాధ్యత వహిస్తారో ప్రధానమంత్రి మాకు చెప్పాలి’ అని అన్నారు. ‘ఎన్నికలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉండాలి. అధిక ధరలతో బంగారం మహిళలు కొనలేని విధంగా మారినప్పుడు ‘మంగళసూత్రం’ వ్యాఖ్యలు ఇప్పుడు ఎందుకు’ అని కూడా యాదవ్ అన్నారు. బీహార్‌లో రెండో దశ ఎన్నికలు జరుగుతున్న మొత్తం ఐదు స్థానాలను ఆర్జేడీ, దాని మిత్ర పక్షాలు గెలుచుకుంటాయని తేజస్వి



యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికలు ఎన్డీఏ, ఇండియా వేదిక మధ్యే జరుగుతున్నాయని అన్నారు. ‘ఒక వైపు రాజ్యాంగానికి ముప్పు తెచ్చే ఎన్డీఏ, మరోవైపు రాజ్యాంగాన్ని రక్షించాలని అనుకుం టున్న ఇండియా వేదిక. మీరు ఇండియాను లేదా ఎన్డీఏను ఒక్కదాన్నే ఎన్నుకోవాలి’ అని తెలిపారు. కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకపోవడంతో పూర్నియా స్థానం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ ను బీజేపీ బీ-టీమ్‌గా తేజస్వి యాదవ్ విమర్శించారు.

# యూఎస్ మానవహక్కుల నివేదిక..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

దేశంలో మానవ హక్కుల పరిస్థితులపై అమెరికా ఇచ్చిన నివేదికను బారత్ తీవ్రంగా ఖండించింది. యూఎస్ డాక్యుమెంట్ తీవ్ర పక్షపాతంతో కూడుకొని ఉందని, భారత్‌పై సరైన అవగాహన లేకపోవాడాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది.గతేడాది మణిపూర్‌లో హింస చెలరేగిన తర్వాత రాష్ట్రంలో గణనీయమైన మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఇటీవల ఓ నివేదిక పేర్కొంది. దీనిపై విదేశాంత మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందిస్తూ.. ఈ నివేదిక తీవ్ర పక్షపాతంలో కూడుకున్నట్లు తెలిపారు. భారత్‌పై అమెరికాకు సరైన అవగాహన లేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దీనికి తాము(భారత్) ఎలాంటి విలువ ఇవ్వడం లేదని, మీరు కూడా(మీడియా) పట్టించుకోవద్దని తెలిపారు.కాగా ‘2023 కంట్రీ రిపోర్ట్స్ ఆన్ హ్యూమన్ రైట్స్ ప్రాక్టిసెస్: ఇండియా’ పేరుతో విడుదల చేసిన ఈ డాక్యుమెంట్‌లో మణిపూర్‌లో మైతీ, కుకీ వర్గాల మధ్య చెలరేగిన జాతి వివాదం మానవ హక్కులు ఉల్లంఘనకు దారి తీసినట్లు ఆరోపించింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్రమోదీ సిగ్గుచేటని అభివర్ణించి, చర్యలు తీసుకోవాలని కోరినట్లు కూడా నివేదిక పేర్కొంది. ఇదే కాకుండా జమ్మూ కాశ్మీర్‌లో పలువురు జర్నలిస్టులు, మానవహక్కుల నేతలను విచారించారనే పలు రిపోర్టులు తమ వద్ద ఉన్నాయని పేర్కొంది. గతేడాది ఫిబ్రవరిలో ముంబై, ఢిల్లీలోని బీబీసీ కార్యాలయలపై దర్యాప్తు సంస్థల దాడి, మోదీపై డాక్యుమెంటరీ, మోదీ ఇంటి పేరును కించపరిచిన కేసులో రాహుల్ గాంధీకి శిక్ష పడటం, ఆయన లోక్‌సభ అనర్హతకు గురికావడం, మళ్లీ సుప్రీం కోర్టు స్టేతో ఎంపీ పదివి తిరిగి పొందడం, కెనడాలో ఖలీస్తానీ ఉగ్రవాది హత్య వంటి అంశాలను కూడా ప్రస్తావించింది.


# రిగ్గింగ్ వల్లే వంద శాతానికిపైగా ఓటింగ్




**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**

త్రిపురలోని పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గంలో, రామ్‌నగర్ శాసనసభ స్థానంలో ఈనెల 19న జరిగిన పోలింగ్‌లో వంద శాతానిపైగా పోలింగ్ నమోదుకావడంపై సిపిఎం విస్మయం వ్యక్తం చేసింది. ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, మళ్లీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేసింది. స్వేచ్ఛగా, న్యాయంగా ఈ ఎన్నికలు జరగలేదని సిపిఎం త్రిపుర శాఖ కార్యదర్శి జితేంద్ర చౌదరి విమర్శించారు. మజ్లిస్‌పూర్ సెగ్మెంట్‌లో 105.30 శాతం, ఖాయర్‌పూర్‌లో 100.15 శాతం, మోహన్‌పూర్ సెగ్మెంట్‌లో 109.09 శాతం పోలింగ్ నమోదైంది. "పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గానికి ఎన్నికలు, అదే పార్లమెంటరీ నియోజకవర్గంలో భాగమైన రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నిక స్వేచ్ఛగా, న్యాయంగా, సాధారణ పద్ధతిలో జరగలేదని పై రికార్డులు రుజువు చేస్తున్నాయి. బూత్‌లను స్వాధీనం చేసుకున్నప్పుడు, వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తిగా రిగ్గింగ్ చేసినప్పుడే ఇటువంటి సరిపోలని పోలింగ్ శాతం జరుగుతుంది" అని విమర్శించారు. "రిటర్నింగ్ అధికారి కార్యాలయం ద్వారా పోలింగ్ స్టేషన్ల వారీగా పోలింగ్ రిపోర్టుల నుండి డేటా సేకరించాం. రిటర్నింగ్ అధికారికి ప్రిసైడింగ్ అధికారి రిపోర్టును అందించే పోలింగ్ స్టేషన్ల వారీ డేటా పబ్లిక్‌గా అందుబాటులో లేనప్పటికీ, డిమాండ్‌ను బట్టి దాన్ని యాక్సెస్ చేయవచ్చు. అలానే వివరాలు తీసుకున్నాం" అని ఆయన తెలిపారు.

# ముస్లిం రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం




**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**

ముస్లిం రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా గురువారం విజయవాడ చేరుకున్న మంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో ఉండవల్లి నివాసంలో గంటకుపైగా చర్చించారు. ప్రస్తుతం ఎన్నికల తీరు, ప్రచారం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, మోడీ పర్యటనకు సంబంధించిన అంశాలపైనా చర్చించారు. అనంతరం విజయవాడలోని ఓ హోటల్లో గోయల్ మీడియాతో మాట్లాడారు. ముస్లిం రిజర్వేషన్లను తాము వ్యతిరేకిస్తున్నామని, మార్పులు చేర్పులు చేసేందుకు ఇదే తమకు తగిన సమయమని ప్రకటించారు. రాష్ట్రంలో ఐదేండ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని, ఏపీ వెనుకబడిందని, రైతులను పట్టించుకోవడం మానేశారని తెలిపారు. ఇసుక, ల్యాండ్, లిక్కర్ మాఫియాలకు కేంద్రంగా ఎపి మారిందని విమర్శించారు. విశాఖ రైల్వేజోన్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం భూమిని ఇవ్వలేదని పేర్కొన్నారు. జీడీపీ లో దేశం ఐదోస్థానానికి చేరుకుందని, మోడీ ఇచ్చిన హామీలను మర్చిపోలేదని, రామమందిర నిర్మాణం భారతీయులందరికీ గర్వకారణమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి గెలుపు ఖాయంగా కనిపిస్తోందన్నారు.

## కన్నౌజ్ నుంచి అఖిలేశ్ యాదవ్
# నామినేషన్ దాఖలు

**లక్నో, జై భీమ్ న్యూస్**

సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ గురువారం యూపీలోని కన్నౌజ్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. సమాజ్‌వాదీ పార్టీకి ఎంతో పట్టున్న కన్నౌజ్ నియోజకవర్గం నుంచి ఆయన మూడు సార్లు విజయం సాధించారు. 2012, 2014 ఎన్నికల్లో ఆయన భార్య డింపుల్ యాదవ్ గెలిచారు. 2019 ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి పాథక్ చేతిలో ఆమె ఓటమిని చవిచూశారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో కన్నౌజ్ నుంచి నామినేషన్ దాఖలు అనంతరం అఖిలేశ్ మాట్లాడుతూ ఎస్పీ చేపట్టిన అభివద్ధిని బీజేపీ ఉద్దేశపూర్వకంగా నిలువరిస్తోందని ఆరోపించారు. అంతేకాకుండా నెగెటివ్ రాజకీయాలకు పాల్పడుతోందని, ప్రజలను పదేపదే అవమానిస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కన్నౌజ్ ప్రజలకు సేవలందించేందుకు తాను ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఎస్పీ హయాంలో కన్నౌజ్‌లో జరిగిన అభివద్ధి ప్రజలకు తెలుసునని అన్నారు. కొద్ది రోజుల క్రితం ఈ నియోజకవర్గం నుంచి అఖిలేశ్ మేనల్లుడు, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ అల్లుడైన మాజీ ఎంపీ తేజ్ ప్రతాప్ యాదవ్ పోటీ చేస్తారని పార్టీ వర్గాలే ప్రకటించాయి. ఇక పార్టీ నేతల ఒత్తిడి మేరకు అఖిలేశ్ పోటీలో ఉండాలని నిర్ణయించారు.

## మరోసారి సంజూకి నిరాశ తప్పదా?



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

జూన్ నెలలో ప్రపంచ కప్ టోర్ని ప్రారంభం కాబోతుంది. వెస్టిండీస్ యుఎస్ వేదికలక ఏఐసిసి టోర్నీ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఈ టి20 ప్రపంచ కప్ లో విజేతగా నిలవడమే లక్ష్యంగా అన్ని దేశాల క్రికెట్ బోర్డులు కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయ్. అయితే గత కొంతకాలం నుంచి వరల్డ్ కప్ గెలవడంలో ప్రతిసారి నిరాశ పరుస్తున్న టీమిండియా జట్టు ఇక ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వరల్డ్ కప్ గెలవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే అత్యుత్తమ జట్టుతో బరిలోకి దిగడానికి సిద్ధమవుతుంది అని చెప్పాలి.అయితే ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్లో బాగా రాణించిన ప్లేయర్లకి అటు వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది అని ఎంతో మంది మాజీ ఆటగాళ్లు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఐపీఎల్ లో ఎంతో మంది ప్లేయర్లు అద్భుతంగా రానిస్తున్న నేపథ్యంలో.. పోటీ కూడా తీవ్రస్థాయిలోనే ఉంది. దీంతో ఎవరికి చోటు దక్కుతుంది అనే విషయంపై ఉత్కంఠ నెలకొంది అని చెప్పాలి. అయితే గత కొంతకాలం నుంచి బాగా రాణిస్తున్న వరల్డ్ కప్ సమయానికి సంజును పక్కన పెడుతూ వస్తున్నారు సెలెక్టర్లు. అయితే ఈసారి అతను కెప్టెన్ గా ఆటగాడిగా కూడా సక్సెస్ అవుతున్నాడు. దీంతో అతనికి వరల్డ్ కప్ లో చోటు దక్కడం ఖాయం అని అందరూ అనుకుంటున్నారు. కానీ టీమ్ ఇండియా క్రికెటర్ సంజూకు మరోసారి మొండి చెయ్యి ఎదురయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. ‾20 వరల్డ్ కప్ లో పాల్గొనబోయే భారత జట్టులో వికెట్ కీపర్గా కేఎల్ రాహుల్ను తీసుకునేందుకు సెలెక్టర్లు మొగ్గు చూపినట్లు సమాచారం.

## కోహ్లీ ఓ అరుదైన రికార్డు?



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

ప్రపంచ క్రికెట్లో ఎంతోమంది స్టార్ ప్లేయర్లు ఉన్నారు. అయితే అందరిలో రికార్డుల రారాజు ఎవరు అంటే మాత్రం ఒకే ఒక పేరు వినిపిస్తూ ఉంటుంది. అదే టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ గురించి.అందరిలాగానే అతను కూడా ఒక సాదాసీదా క్రికెటర్ గా అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. కానీ తన ఆట తీరుతో అతి తక్కువ సమయంలో తాను ఒక లెజెండ్ అన్న విషయాన్ని నిరూపించుకున్నాడు. ఇక ఇప్పుడు నేటి జనరేషన్ కి తనను మించిన లెజెండ్ మరొకరు లేరు అన్న విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా చేశాడు. ఇప్పటివరకు ఎంతోమంది దిగ్గజ ఆటగాళ్లు కెరియర్ కాలం మొత్తంలో సాధించిన రికార్డులను కోహ్లీ అతి తక్కువ సమయంలోనే బద్దలు కొట్టాడు. ఇక రికార్డుల విషయంలో నేటితరం క్రికెటర్లకు ఎవరికి అందనంత దూరంలో కొనసాగుతూ ఉన్నాడు అని చెప్పాలి. అయితే ఎన్ని రికార్డులు సాధించినప్పటికీ ఇంకా కోహ్లీలో ఇంకా ఏదో సాధించాలి అనే కసి మాత్రం తగ్గలేదు. ఇప్పటికీ కూడా జట్టులోకి కొత్తగా వచ్చిన ఆటగాడిలాగా ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన చేసి ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు కోహ్లీ. ఇక రికార్డుల వేట కొనసాగిస్తూనే ఉన్నాడు. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఇప్పటికే ఎన్నో రికార్డులు కొట్టిన కోహ్లీ సన్రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో మరో రికార్డు అందుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో 10 సీజన్స్ లో 400కు పైగా పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. ఐపీఎల్ 2024 ముందు వరకు 9 ఐపీఎల్ సీజన్స్ లో కోహ్లీ 400 పరుగులు చేయగా.. ఇక ఇటీవల సన్రైజర్స్ తో మ్యాచ్లో ఈ ఏడాది సీజన్ లో కూడా 400 పరుగుల మార్కులు అందుకున్నాడు. దీంతో అరుదైన రికార్డు సృష్టించాడు.

## చెస్ మాస్టర్ గుకేశ్‌కు ఘన స్వాగతం

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

టరంటో వేదికగా జరిగిన ఫిడే క్యాండెడేట్ చెస్ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కెనడా నుంచి గురువారం భారత్‌కు చేరుకున్న గుకేశ్‌కు చెన్నై విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. వందలాది మంది విద్యార్థులు, శ్రేయోభిలాషులు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అభినందిచారు. అనంతరం చెన్నైలోని మొగప్పైర్ ప్రాంతంలోని తన పాఠశాల వేలమ్మాళ్ విద్యాలయాన్ని గుకేష్ సందర్శించాడు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అతనికి స్వాగతం పలికారు. గుకేశ్‌ను పాఠశాల యాజమాన్యం సన్మానించారు.

# సన్‌రైజర్స్ అరుదైన రికార్డ్?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పై ఒకప్పుడు ఎవరికి పెద్దగా అంచనాలు ఉండేవి కాదు. ఇక టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగిన సన్‌రైజర్స్ బాగా రాణిస్తుంది అని నమ్మకం కూడా చాలా మందిలో ఉండేది కాదు.ఎందుకంటే కేవలం బౌలింగ్ విభాగంలో మాత్రమే పటిష్టంగా కనిపించే సన్‌రైజర్స్.. బ్యాటింగ్లో మాత్రం తేలిపోతూ ఉండేది. కానీ 2024 ఐపీఎల్ సీజన్లో మాత్రం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఏకంగా మహామహా జట్లను సైతం వణికించే విధంగా సన్‌రైజర్స్ పటిష్టంగా మారిపోయింది. ఒకరకంగా బ్యాటింగ్ ఊచకోత అంటే ఎలా ఉంటుందో ఈ సీజన్లో సన్‌రైజర్స్ బ్యాటర్లు చూపిస్తున్నారు. ఏకంగా ప్రత్యర్థి బౌలర్లు ఎందుకు బౌలర్లం అయ్యామా అని బాధపడే విధంగా విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు. ఏకంగా వీర విహారం చేస్తూ ఎన్నో రికార్డులను బద్దలు



కొట్టేస్తూ ఉన్నారు. సన్‌రైజర్స్ ఆటగాళ్ల ఆట తీరు మందు ఇక టి20 ఫార్మాట్లో ఉన్న అన్ని రికార్డులు దాసోహం అవుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఇప్పటికే ఐపీఎల్ హిస్టరీలో అత్యధిక పరుగుల రికార్డును హైదరాబాద్ జట్టు రెండు సార్లు బద్దలు కొట్టింది అన్న విషయం తెలిసిందే. ఇక ప్రతి మ్యాచ్ లోను ఇలాంటి ఆట తీరును కొనసాగిస్తుంది. అయితే ఇటీవల రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్ లో కాస్త తడబడిన హైదరాబాద్ జట్టు ఓటమి చూసింది. అయితే సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓడిపోయినప్పటికీ అటు అరుదైన రికార్డు మాత్రం ఖాతాలో వేసుకుంది. ఈ సీజన్లో ఏకంగా ఇప్పటివరకు 100 సిక్సర్లు బాదేసింది సన్‌రైజర్స్. ఇలా ఒక ఐపిఎల్ సీజన్లో ఇలా 100 సిక్సర్లు బాధటం ఆ జట్టుకు ఇదే తొలిసారి కావడం గమనార్హం. అంతకు ముందు 2022లో 97 సిక్సర్లు, 2016లో 89 సిక్సర్లు, 2018లో 88 సిక్సర్లు బాదింది సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు.

# క్రికెట్ అనలిస్ట్ షాకింగ్ కామెంట్స్?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు అందరూ కూడా మరో నెల రోజుల్లో ప్రారంభం కాబోయే 20 వరల్డ్ కప్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే జూన్ నెలలో ప్రారంభం కాబోయే వరల్డ్ కప్ లో ఈసారి విశ్వవిజేతగా నిలవబోయే టీం ఏది అన్నది ఆసక్తికరంగా మారిపోయింది. అయితే అన్ని దేశాల క్రికెట్ ప్రేక్షకులు కూడా ఇదే విషయంపై చర్చించుకుంటు న్నారు. కాగా వరల్డ్ క్రికెట్లో పటిష్టమైన జట్లలో ఒకటిగా కొనసాగుతున్న టీమిండియాకు గత కొంతకాలం నుంచి వరల్డ్ కప్ టైటిల్ గెలవడం అనేది కేవలం కలగానే మారిపోయింది అన్న విషయం తెలిసిందే. కొన్ని ప్రపంచకప్ టోర్నిలలో సెమీఫైనల్ ఫైనల్ వరకు చేరుకున్నప్పటికీ చివరి అడుగులో తడబడుతూ చివరికి టైటిల్ను చేజార్చుకుంటుంది. గత ఏడాది ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో కూడా ఇదే జరిగింది. అయితే జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ లో మాత్రం తప్పక విజయం సాధించి విశ్వవిజేతగా నిలవాలని అనుకుంటుంది భారత జట్టు. ఇక అత్యుత్తమ టీం తో బరిలోకి దిగేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది.కాగా



వరల్డ్ కప్ జట్టుకి కెప్టెన్గా రోహిత్ శర్మ వ్యవహరించబోతున్నాడు అన్న విషయం తెలిసిందే. రోహిత్ సారథ్యంలో ఈసారి టీమిండియా వరల్డ్ కప్ గెలవడం ఖాయమని అందరూ అభిప్రాయపడు తున్నారు. ఇలాంటి సమయంలో క్రికెట్ ఆనలిస్ట్ జోయ్ బట్టచార్య మాత్రం షాకింగ్ కామెంట్స్ చేశారు. టి20 వరల్డ్ కప్ కి కెప్టెన్ గా రోహిత్ శర్మ అవసరం లేదు అంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు ఆయన. రోహిత్ మంచి క్రికెటర్. కానీ ఇప్పుడు ఫామ్ లో లేదు.

# అందరూ ఒకలా.. గిల్ మరోలా..

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

ఇంటర్నేషనల్ క్రికెట్లో ఎక్కడా లేని ఒక రూల్ అటు ఐపీఎల్ లో కొనసాగుతుంది అన్న విషయం తెలిసిందే. అదే ఇంపాక్ట్ ప్లేయర్ రూట్. ఇంటర్నేషనల్ క్రికెట్లో సాధారణంగా ఒక ఆటగాడు గాయపడినప్పుడు..అతనికి సబ్ స్టిట్యూట్ గా మరో ఆటగాడిని మైదానంలోకి తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుంది. కానీ ఇలా వచ్చిన ఆటగాడు కేవలం ఫీల్డింగ్ చేయడానికి మాత్రమే ఛాన్స్ ఉంటుంది. అయితే ఐపీఎల్ లో మాత్రం ఇంపాక్ట్ ప్లేయర్ అనే రూల్ని తీసుకువచ్చి సబ్స్టిట్యూట్ అనే రూల్‌కి మెరుగులు దిద్దింది బీసీసీఐ. ఇక ఈ రూల్ కింద బౌలర్ ని లేదా బ్యాట్స్మెన్‌ని మ్యాచ్ మధ్యలో మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇలా సబ్స్టిట్యూట్ గా వచ్చిన ప్లేయర్ బ్యాటింగ్ బౌలింగ్ చేసేందుకు అవకాశం ఉంటుంది. అయితే గత కొంతకాలం నుంచి ఈ



రూల్ పై తెగ చర్చ జరుగుతుంది అన్న విషయం తెలిసిందే. ఈ రూల్ కారణంగా ఎంతో మంది ఆల్రౌండర్లకి అన్యాయం జరుగుతుంది అంటూ మాజీ ప్లేయర్లతో పాటు ప్రస్తుత ప్లేయర్లు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ రూల్ వల్ల ఆల్రౌండర్లు కేవలం బ్యాటింగ్ కి మాత్రమే పరిమితం అవుతున్నారని తర్వాత బౌలింగ్ చేసేందుకు అవకాశం రావడం లేదు అంటూ చెబుతున్నారు.

అందుకే ఈ రూల్ ను తీసేయాల్సిన అవసరం ఉంది అంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు అని చెప్పాలి. అయితే అందరూ ఇలా అభిప్రాయపడితే గిల్ మాత్రం మరోలా స్పందించాడు. ఈ ఐపీఎల్ సీజన్లో ప్రతి మ్యాచ్లో కూడా భారీ స్కోర్లు నమోదు అవుతున్నాయి అన్న విషయం తెలిసిందే. అయితే దీనికి కారణం ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ అంటూ గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ గిల్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. బౌలర్లను ఎదుర్కొనేందుకు ఇంపాక్ట్ ప్లేయర్ల రూపంలో బ్యాటర్లకు అదనపు శక్తి లభిస్తుంది. వాళ్లున్నారనే ధైర్యంతోనే బ్యాటర్లు విరుచుకుపడుతున్నారు అంటూ గిల్ చెప్పుకొచ్చాడు. అయితే పలువురు సీనియర్ ఆటగాళ్లు ఇలా ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ పై అసంతృప్తి వ్యక్తం చేయగా.. ఇక గిల్ మాత్రం మరోలా స్పందించడం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోయింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# భర్త ఎవరో చెప్పేసిన ఇలియానా?

**జై భీమ్ న్యూస్, సినిమా :**



మొదటి సినిమాను సూపర్ హిట్ కావడంతో ఆ తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటూ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్గా మారిపోయింది ఇలియానా. ఇక ఈ అమ్మడి కొంటె చూపులకు కుర్ర కారు డమాల్ అంటూ ఇక ఈమెతో ప్రేమలో పడిపోయారు. ఇక పగటి కలల్లో మునిగిపోయారు అని చెప్పాలి. ఇలా దాదాపు ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలు అందరితో సినిమాలు చేసిన ఇలియానా ఆ తర్వాత ఒక్కసారిగా ఇండస్ట్రీకి దూరమైంది. బాలీవుడ్లో అవకాశాల కోసం ట్రై చేసిన అక్కడ అదృష్టం కలిసి రాలేదు. అయితే మధ్యలో ఫిట్నెస్ పై దృష్టి పెట్టకపోవడంతో బాగా లావు అయింది. దీంతో అవకాశాలు కూడా తగ్గాయ్. ఇక రవితేజతో అమర్ అక్బర్ ఆంటోనీ అనే సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన ఇలియానాకు కలిసి రాలేదు. అయితే గత కొంతకాలం నుంచి ఈ ముద్దుగుమ్మ సినిమాలతో కాకుండా ఓ పర్సనల్ విషయంతో వార్తలు తెగ హాట్ టాపిక్గా మారిపోతుంది. అప్పటికే బ్రేకప్ అయ్యి డిప్రెషన్లో మునిగిపోయిన ఇలియానా.. ఆ తర్వాత తాను ప్రెగ్నెంట్ అని చెప్పి అందరికీ షాక్ ఇచ్చింది. అయితే భర్త ఎవరో చెప్పకుండానే గత ఏడాది ఆగస్టులో ఈ హీరోయిన్ బిడ్డకు జన్మనివ్వడం చర్చనీయాంశంగా మారిపోయింది అన్న విషయం తెలిసిందే. అయితే యూఎస్ వ్యాపారవేత మైకేల్ డోలన్ను ఇలియానా పెళ్లాడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఎట్టకేలకు తన పెళ్లిపై స్పందించింది ఇలియానా. భర్తతోతన వైవాహిక జీవితం ఎంతో సాఫీగా సాగిపో తుందని..డోలన్ తనకు ఎంతో సపోర్టుగా నిలిచాడని.. కష్ట కాలంలోతనకు తోడుగా ఉన్నాడు ఇలియానా చెప్పుకొచ్చింది.

## హీరోని కొట్టడానికి భయమేసింది



**జై భీమ్ న్యూస్, సినిమా :**

మృనాల్ ఠాగూర్.. ఈ అమ్మడు గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఈ మధ్యకాలంలో అయితే ఇండస్ట్రీలో కాస్త గట్టిగానే ఈ హీరోయిన్ పేరు వినిపిస్తుంది. సీతారామం అనే సినిమాతో సెన్సేషనల్ విజయాన్ని దక్కించుకున్న మృనాల్ ఠాగూర్ ఒక్కసారిగా స్టార్ హీరోయిన్గా ఎదిగింది అన్న విషయం తెలిసిందే. ఇక టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో ఎంతో మంది దర్శకులకు ఈ ముద్దుగుమ్మ మొదటి ఆప్షన్ గా మారిపోయింది. ఇక ప్రస్తుతం వరుసగా సినిమా అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్గా కొనసాగుతుంది మృనాల్ ఠాగూర్. మొన్నటికి మొన్న అటు న్యాచురల్ స్టార్నాని సరసన హాయ్ నాన్న అనే సినిమాలో నటించిన మృనాల్ ఠాగూర్ మంచి విజయాలు సొంతం చేసుకుంది. అదే సమయంలో ఇక ఇటీవల విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టార్ అనే మూవీలో నటించి.. తన అంతం అభినయంతో ఆకట్టుకుంది. ఇక ఈ మూవీ కూడా మంచి విజయాన్ని సాధించింది అన్న విషయం తెలిసిందే. అయితే కేవలం సౌత్ ఇండస్ట్రీలోనే కాదు అటు బాలీవుడ్లో కూడా వరుసగా అవకాశాలు అందుకుంటుంది ఈ హీరోయిన్. అయితే నాని హీరోగా నటించిన జెర్సీమూవీహిందీ రీమేక్లో షాహిద్ కపూర్ సరసన నటించి సూపర్ హిట్ ను ఖాతాలో వేసుకుంది మృనాల్ ఠాగూర్. ఈ క్రమంలోనే ఇటీవలే ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఒక ఆసక్తికర విషయం అభిమానతో పంచుకుంది. షూటింగ్లో భాగంగా తన అభిమాన హీరోషాహిద్ కపూర్ ను కొట్టాలంటే తనకు ఎంతగానో భయమేసింది అంటూ మృనాల్ ఠాగూర్ చెప్పుకొచ్చింది. జెర్సీ సినిమాలో షాహిద్ కపూర్ తో కలిసి నటించా. నేను ఆయనకు వీరాభిమానిని. తొలిరోజు షూట్లో ఆయననే చూస్తూ ఉండిపోయాను.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీలా?

**జై భీమ్ న్యూస్, సినిమా :**

శ్రీలీలా.. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్గా కొనసాగుతోంది. పెళ్లి సందడి అనే చిన్న సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఇక మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంతేకాదు తనలో ఉన్న టాలెంట్ ఏంటో అందరికీ అర్థమ య్యేలా చేసింది. తన అందం అబినయం తో ఆకట్టుకోవడమే కాదు ఇక డాన్సులతో అందరిని ఫిదా చేసేసింది ఈ ముద్దుగుమ్మ. తన కొంటె చూపులతో కుర్ర కారు మతి పోగొట్టేసింది. అయితే పెళ్లి సందడి సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుం టూ బిజీ హీరోయిన్గా మారిపోయింది శ్రీ లీల. ఇప్పటికే టాలీవుడ్లో ఉన్న ఎంతో మంది స్టార్ హీరోలతో జోడి కట్టిన ఈ ముద్దుగుమ్మ.. బ్లాక్ బస్టర్ హిట్లను ఖాతాలో వేసుకుంది అని చెప్పాలి. అయితే శ్రీ



లీల నటిస్తున్న మరికొన్ని సినిమాలు కూడా ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమ వుతున్నాయి. అయితే ఈ హాట్ బ్యూటీకి సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్గా మారిపో యింది. దళపతివిజయ్ హీరోగా నటిస్తున్న సినిమాలో శ్రీ లీలా ఛాన్స్ కొట్టేస్తుందట. అదేంటి ఈ సినిమాలో ఆల్రెడీ వేరే హీరో యిన్ సెలెక్ట్ చేశారు కదా అంటారా.. అయితే హీరోయిన్ పాత్ర కోసం కాదు ఏకంగా ఒక స్పెషల్ సాంగ్ కోసం ఛాన్స్ దక్కించుకుందట శ్రీలీల. ప్రస్తుతం కోలీ వుడ్ స్టార్ హీరోదళపతివిజయ్ గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అనే సినిమాలో నటిస్తున్నాడు అన్న విషయం తెలిసిందే. ఇక ఈ మూవీ లో స్టార్ హీరోయిన్శ్రీ లీల స్పెషల్ అప్పీరి యన్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఒక ఐటమ్ సాంగ్ లో దళపతివిజయ్తో కలిసి కాలు కదపబోతుందట ఈ ముద్దుగుమ్మ. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇకపోతే వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతుంది అన్న విషయం తెలిసిందే.

# హిట్టు కోసం మన తెలుగు డైరెక్టర్ పై భారం?

**జై భీమ్ న్యూస్, సినిమా :**

బాలీవుడ్ స్టార్ హీరోషాహిద్ కపూర్ తో సినిమా చెయ్యడానికి వంశీ పైడిపల్లి ట్రై చేస్తున్నారని సమాచారం తెలుస్తుంది. ఇటీవల హీరోని కలిసి ఓ కథ నేరేట్ చేశారని, అది ఆయనకు నచ్చడంతో సినిమా చేద్దామని చెప్పారని టాక్. అయితే షాహిద్ కపూర్, వంశీ పైడిపల్లిని స్టార్ ప్రొడ్యూసర్ 'దిల్' రాజు కలిపారట. ఆయన తో దర్శకుడు దిల్ రాజుకి మంచి రిలేషన్షిప్ ఉంది. 'మున్నా' మూవీతో వంశీ పైడిపల్లిని దర్శకుడిగా ఇంట్రడ్యూస్ చేసింది దిల్ రాజే. ఆ తర్వాత 'బృందావనం', 'ఎవడు', 'మహర్షి', 'వారిసు' సినిమాలు వాళ్ల వీరి కలయికలో వచ్చాయి. వంశీ పైడిపల్లి తీసిన ఒక్క 'ఊపిరి'కి తప్ప మిగతా అన్ని సినిమాల నిర్మాణంలో దిల్ రాజు ఉన్నారు. ఇక షాహిద్ కపూర్ హీరోగా హిందీలో 'జెర్సీ'ని రీమేక్ చేశారు. ఇద్దరితో పరిచ యం ఉండటంతో మీటింగ్ని ఎరేంజ్ చేసి ప్రాజెక్ట్ సెట్ చేశాడు. ఇక షాహిద్ కపూర్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై 'దిల్' రాజు, శిరీష్ ప్రొడ్యూస్ చెయ్యనున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు డైరెక్టర్లతో చేసిన సినిమాలతో హిందీలో షాహిద్ కపూర్ భారీ బ్లాక్ బస్టర్ అందుకోవడం లేదంటే పెర్ఫార్మన్స్ విషయంలో పేరు తెచ్చుకోవడం జరిగింది. విజయ్ దేవరకొండ 'అర్జున్ రెడ్డి' మూవీని హిందీలో ఆయన రీమేక్ చేశారు. ఇక ఆ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. హిందీలో 'జెర్సీ' సినిమా అయితే అంతగా కమర్షియల్ సక్సెస్ కాలేదు. థియేటర్స్ దగ్గర కలెక్షన్స్ రాబట్టడంలో ఈ సినిమా ఫెయిల్ అయ్యింది.



# చిక్కుల్లో మిల్క్ బ్యూటీ..!



**జై భీమ్ న్యూస్, సినిమా :**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దాదాపుగా 20 ఏళ్లకు పైగా టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా కొనసా గుతోంది. టాలీవుడ్తో పాటు బాలీవుడ్ కి కూడా ఎంట్రీ ఇచ్చి అక్కడ కూడా వరుస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్గా దూసుకుపోతోంది. అయితే తాజాగా తమన్నా చిక్కుల్లో పడింది అన్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తమన్న కి మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఐపీఎల్ 2023 మ్యాచ్లను నిబంధనలకు విరుద్ధంగా ఫైర్ ప్లే యాప్ లో ప్రత్యక్ష ప్రసారం చేసినందుకు తమన్నా ను ఈనెల 29న విచారణకు రావాల్సిందిగా నోటీసులు పంపించినట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తమన్న చేసిన ఈ పనికి కోట్లాది రూపాయల్లో నష్టం జరిగింది అని ఫిర్యాదు చేశారు. ఐపీఎల్ డిజిటల్ ప్రసార హక్కులను వయాకామ్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. వయాకామ్ ఫిర్యాదుపై మహారాష్ట్ర సైబర్ సెల్ ఫెయిర్ప్లే యాప్పై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ విషయంపై మరింత దర్యాప్తు చేయడానికి భాటియాను విచారించడానికి సమన్లు పంపింది. తమన్నా భాటియా ఫెయిర్ప్లేను ప్రమోట్ చేసిందని, అందుకే ఆమెను సాక్షిగా విచారణకు పిలిచారని వర్గాలు తెలిపాయి. మరోవైపు ఇదే కేసులో సీనియర్ నటుడు సంజయ్ దత్కి కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23న విచారణకు హాజరు కావాల్సి ఉన్నా.. గైర్హాజరయ్యారు. ఆ రోజు తాను ముంబైలో లేదని పేర్కొన్నారు.

# వరలక్ష్మి శరత్ కుమార్ షాకింగ్ కామెంట్స్

**జై భీమ్ న్యూస్, సినిమా :**

నటి వరలక్ష్మి శరత్ కుమార్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. అయితే తాజాగా ఇప్పుడు వరలక్ష్మి శరత్ కుమార్ ఫిమేల్ లీడ్ నటిస్తున్న లేటెస్ట్ సినిమా శబరి. అనిల్ కాట్జ్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమా తెలుగులోనే కాకుండా తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో కూడా విడుదల కాబోతోంది. ఈ క్రమంలోనే వరలక్ష్మీ శరత్ కుమార్ నటిస్తున్న ఈ సినిమా విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. ఇందులో భాగంగానే తాజాగా వరలక్ష్మి శరత్ కుమార్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. పలు సంచలన విషయాలను వెల్లడించింది. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇందులో భాగంగానే వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం ఈ సినిమాకి సంబంధించిన కథను విని కచ్చితంగా ఈ సినిమా చేస్తాను అని ఒప్పుకున్నాను.. కానీ షూటింగ్ స్టార్ట్ చేయడం మాత్రం కొంచెం ఆలస్యమైంది.. ఇకపోతే ఈ సినిమా ఒక సైకలాజికల్ ఇందులో నేను తల్లి పాత్ర పోషించాను



భర్తతో సమస్యల కారణంగా అతని నుండి వేరుగా ఉంటూ కుమార్తెను ఒంటరిగా పెంచే ఒక తల్లి పాత్ర నాది అంటూ ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ చేసే అవకాశం లభించింది. లౌడ్ మూమెంట్స్ ఉండవు. ఓ సమస్య నుంచి కూతురిని కాపాడుకోవ డానికి తల్లి పడే తపన అందరికీ నచ్చుతుంది. మదర్ అండ్ డాటర్ కనెక్షన్ హైలైట్ అవుతుంది. స్క్రీన్ప్లే డ్రివెన్ సినిమా ఇది. ప్రేక్షకులకు కొత్త థ్రిల్ను ఇస్తుంది. నేచురల్ ఫైట్ సీక్వెన్సులు ఉంటాయి. కొత్త దర్శక నిర్మాతలతో సినిమా చేయడం కొందరు రిస్క్ అంటున్నారు. కానీ నేను లైఫే రిస్క్ అంటాను. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు.

## దానిమ్మ జ్యూస్‌తో ఇన్ని లాభాలా..?




**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
మన శరీరానికి కచ్చితంగా ఇమ్యూనిటీ బూస్ట్‌తో పాటు రక్తం కూడా ఎక్కువగా ఉండాలి.. చాలామంది బరువు తగ్గాలనుకునే వారు సరైన ఫుడ్‌ని ఎంచుకోక చాలా ఇబ్బందులు పడుతూ ఉంటారు.దీని వల్ల వీక్ అయిపోయి..చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. ఇలాంటివారు కచ్చితంగా దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల ఇమ్యూనిటీ బూస్ట్ కూడా పెరుగుతుంది. రాత్రి పడుకునే సమయంలో దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల నిద్రలేని సమస్యలు కూడా చెక్ పెట్టవచ్చు.దానిమ్మ పండులో ఉండేటువంటి యాంటీ ఆక్సిడెంట్లు శక్తిని పెంచడానికే కాకుండా శ్వాసకోశ సంబంధిత సమస్యలను కూడా దూరం చేస్తాయి. శరీరానికి కూడా వెంటనే ఇమ్యూనిటీ కావాలి అంటే దానిమ్మ జ్యూస్ బెస్ట్ ఆప్షన్..దానిమ్మ జ్యూస్ ను మన డైట్ లో యాడ్ చేసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాలను కూడా తగ్గిస్తాయి. వీటితోపాటు జీర్ణక్రియను కూడా పెంచేలా చేస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉండేలా దానిమ్మ జ్యూస్ చాలా ఉపయోగపడుతుంది.దానిమ్మ పండుతో బరువు తగ్గడమే కాకుండా ఇందులో నీటి శాతం కూడా ఎక్కువగా ఉంటుంది.. ఎండాకాలం దానిమ్మ జ్యూస్ మంచి బెస్ట్ ఆప్షన్ గా ఉన్నది. దానిమ్మ పండుని వారంలో కనీసం రెండు మూడు సార్లు అయినా తింటే తగినంత శక్తి లభిస్తుంది. అంతేకాకుండా బరువు తగ్గాలనుకునే వారు వీటిని తినడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ కూడా సక్రమంగా పనిచేస్తుంది. ఉబకాయాన్ని కూడా తగ్గించడంలో బేశుగ్గా పనిచేస్తుంది.

## రోజూ ఉదయాన్ని ఈ వాటర్ తాగండి..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
అవిసె గింజలు ఆరోగ్యానికి ఎంతో మంచివని ఆరోగ్య నిపుణులు చెబుతారు. అయితే అవిసె గింజల నీళ్లు ద్వారా కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయంటున్నారు. అవును ఒక గ్లాసు అవిసె గింజలు నానబెట్టిన నీటిని పరగడుపునే తాగితే..కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతు ల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలను తగ్గించుకోవ చ్చంటు న్నారు. ఉదయాన్నే కాఫీ, టీలకు బదులు ఈ నీటిని తీసుకోవాలంటున్నారు. ఇందులో కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ -6, ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంతోపాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయపడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి.అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. ఈ నీటిని తాగడం వల్ల జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్ప డటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. మధుమే హాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

# డయేరియా సమస్యతో ఇబ్బందిపడుతున్నారా



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
వేసవిలో చాలా మంది కడుపు సంబం ధిత సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ఈ సీజన్‌లో గ్యాస్, కడుపు ఉబ్బ రం, విరేచనాలు వంటి సమస్యలు ఎక్కువగా వస్తాయి. చిన్న చిన్న అజాగ్రత్తలతో పొట్ట సమస్యలు వస్తాయి.ఇలాంటి సమస్యల్లో ఒకటి డయేరియా సమస్య. ఈ సమస్య కలిగితే శరీరంలో నీటి సమస్య కూడా రావచ్చు. వేసవిలో స్పైసీ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల ఈ సమస్య వస్తుందని నిపు ణులు చెబుతున్నారు. కొన్నిసార్లు బ్యాక్టీరి యా, వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా డయే రియా సమస్య వస్తుందని డైటీషియన్ మో హిని డోంగ్రే చెబుతున్నారు. అందువల్ల వేసవి సీజన్‌లో తినే ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే కొన్ని రకాల ఇంటి నివారణలతో డయేరియా సమస్యను కూడా అధిగమిం చవచ్చు. నిమ్మరసం: డయేరియా సమస్యకు నిమ్మకాయ చాలా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్ సి, యాంటీ ఇన్ఫ్లమే టరీ లక్షణాలు ఉన్నాయి. నిమ్మరసాన్ని తాగడం వల్ల శరీరం కూడా హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఒక నిమ్మకాయ రసం, పుదీనా కలిపిన నీటిని తాగడం వల్ల చాలా ప్రయోజనాలను పొందవచ్చు.మెంతులు: మెంతి గింజల్లో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి డయేరియా సమస్యను దూరం చేస్తాయి. ఇందుకోసం ఒక చెంచా మెంతి గింజలను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు మెంతి పొడిని ఒక గ్లాసు నీటిలో వేసి మిక్స్ చేసి తాగాలి. దీని వల్ల కూడా చాలా ప్రయోజనం ఉంది.పెరుగు: పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా లభిస్తాయి. ముఖ్యంగా అతిసారంతో బాధపడేవారికి పెరుగు చాలా మేలు చేస్తుంది. ఇది పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

విరేచనాలు అయినప్పుడు తేలికపాటి ఆహారం తీసు కోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కిచ్డీలో పెరుగు వేసి తినవచ్చు.

# పగిలిన పెదవులతో ఇబ్బందిపడుతున్నారా..?



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
చలికాలంలో దాదాపుగా ప్రతి ఒక్కరికీ చర్మం పొడిబారిపోయి పెదాలు పగిలిపో తుంటాయి. కానీ, వేసవిలో పెదవులు పగిలిపోతే దానికి కారణం ఏంటో తెలు సా..? వేసవిలో వాతావరణంలో తేమ శాతం చాలా వరకు తగ్గుతుంది. తేమ కోల్పోవడం వల్ల, పెదవులు పొడిబారడం మొదలవుతుంది. మీరు కూడా వేసవిలో పెదవులు పగిలిన సమస్యతో బాధపడుతు న్నారా..? అయితే ఈ వార్త మీకోసమే. పగిలిన పెదవులపై కొబ్బరి

నూనెను రా యండి. ఒకటి లేదా రెండు రోజుల్లో మీరు ఫలితాలను గమనిస్తారు. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇది పెదాలను మృదువుగా, హైడ్రేట్‌గా ఉం చడంలో సహాయపడుతుంది. పగిలిన పెద వులకు కొబ్బరి నూనె..

ఇందుకోసం ముందుగా మీరు మీ పెదాలను గోరువెచ్చని నీటితో కడుక్కోవాలి. పెదాలు ఆరిన తర్వాత చేతులతో కొబ్బరి నూనెను తీసుకుని పెదాలపై సున్నితంగా మసాజ్ చేయాలి. రాత్రంతా మీ పెదవులపై కొబ్బరి నూనెను అలాగే రాసి వదిలేయండి. మరుసటి రోజు ఉదయం గోరువెచ్చని నీటితో కడిగేయండి. రెండు రోజుల్లో మీరు చక్కటి ఫలితాలను చూస్తారు. పగిలిన పెదాలకు కలబంద.. కలబంద చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. పగిలిన పెదాలను మృదువుగా చేయడానికి ఇది మంచి ఎంపిక. మీరు రాత్రి పడుకునే ముందు మీ పెదవులపై కలబంద జెల్‌ను అప్లై చేసి, మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన త ర్వాత కడిగేయవచ్చు. కొద్ది రోజుల్లోనే పగిలిన పెదాల నుంచి ఉపశమనం పొందు తారు. ఈ రెండు విధనాలు కాకుండా.. మీరు కొన్ని హోం రెమిడీస్‌ని కూడా ప్రయత్నించవచ్చు. మీరు కూడా పెదవులు పగిలిన సమస్యతో బాధపడుతుంటే వాటిపై తేనెను రాసుకోవచ్చు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయని చెబుతు న్నారు. దీన్ని అప్లై చేయడం వల్ల మీ పెదా లు మృదువుగా ఉంటాయి. కావాలంటే దానితో లిప్ బామ్ కూడా తయారు చేసుకోవచ్చు.

# సైక్లింగ్ మీ జీవితాన్నే మార్చేస్తుంది..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ప్రస్తుత కాలంలో చాలామంది ఊబకా యం సమస్యతో బాధపడుతున్నారు. అం దుకే.. ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది జిమ్‌కి వెళ్లి చెమటలు చింది స్తారు.. అంతేకాకుండా వాకింగ్, జాగింగ్, యోగా చేయడం లాంటివి చేస్తారు.అయితే, ఇలా కాకుండా.. అనేక ఆరోగ్య ప్రయోజ నాలను అందించే సులభమైన, ఆహ్లాదకం మైన వ్యాయామం కూడా మరొకటి ఉంది.. అదే.. సైక్లింగ్.. సైకిల్ తొక్కడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొంద వచ్చు.. సైక్లింగ్ అనేది రవాణాకు ఆర్థిక సాధనం మాత్రమే కాదు.. ఇది మీ మొత్తం శరీరానికి గొప్ప వ్యాయామం కూడా.. ఇది ఫిట్‌గా ఉండటంలో బాగా సహాయపడు తుంది.. ఇలాంటి పరిస్థితుల్లో సైకిల్ తొక్క డం వల్ల కలిగే కొన్ని ప్రత్యేక ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఫిజికల్ ఫిట్‌నెస్: సైక్లింగ్ అనేది పూర్తి శరీర వ్యా యామం. ఇది మీ కాళ్ళు, కండరాలు, ఎగువ శరీర కండరాలను బలపరుస్తుంది. రెగ్యులర్ సైక్లింగ్ కూడా మీ హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.. ఇంకా శక్తిని పెంచుతుంది.బరువు తగ్గడంలో సహాయపడుతుంది: సైక్లింగ్ కేలరీలను బర్న్ చేయడానికి గొప్ప మార్గం. మీరు ఎంత వేగంగా సైకిల్ తొక్కితే.. అంత వేగంగా ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. మానసిక ఆరోగ్య ప్రయోజనాలు: వ్యాయామం చేసే సమయంలో శరీరం ఎండార్ఫిన్స్ అనే హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. మానసిక స్థితిని మెరుగుపరు స్తుంది. సైక్లింగ్ అనేది ఒత్తిడిని తగ్గించడా నికి, మానసికంగా బలంగా ఉంచడానికి ఒక గొప్ప మార్గం.. పర్యావరణ అనుకూ లం: సైక్లింగ్



పర్యావరణాన్ని కలుషితం చేయదు. ఇది ట్రాఫిక్ జామ్‌లను తగ్గిం చడంలో కూడా సహాయపడుతుంది. ఇంకా పర్యావరణానికి మేలు చేస్తుంది. అన్ని వయసుల వారికి అనుకూలం: సైక్లింగ్ అన్ని వయసుల వారికి తగిన వ్యాయామం. చిన్న పిల్లలైనా, యువకులైనా, వృద్ధులైనా మీ ఫిట్‌నెస్‌కు అనుగుణంగా సైకిల్ తొక్కవచ్చు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM